https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 10 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం,అక్టోబర్,4, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



22-ఏ భూ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు..

నాలా అనుమతి లేని భూములకు భారీ ఊరట!

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,అక్టోబర్,03:రాష్ట్రంలో ఏళ్ల తరబడిగా నలుగుతున్న 22-ఏ భూ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నాలా అనుమతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన చిక్కుముడులను విప్పుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీపి కబురు అందించారు. తగిన నాలా రుసుము చెల్లించి, అర్హత ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు వీలుగా మార్గం సుగమం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై రెవెన్యూ శాఖ ప్రత్యేకంగా మెమో నెం. 48062/ULC/A1/2026 ద్వారా అధికారిక ఉత్తర్వులు వెలువరించింది. అర్హత ఉన్న దరఖాస్తులను నిర్దిష్ట కాలపరిమితిలోగా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. 22-ఏ భూ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలును ప్రభుత్వం శరవేగంగా ముందుకు తీసుకెళ్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఐదు కీలక ఉత్తర్వులను జారీ చేసింది. జీహెచ్ఎంసీ , హెచ్ఎండీఏ , డీటీసీపీ , మున్సిపల్ అనుమతులు ఉండి 22-ఏ జాబితాలో చిక్కుకున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. జీవో 118, జీవో 76లకు అనుగుణంగా మార్గదర్శకాలను రూపొందించి, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. గతంలో నాలా ప్రక్రియ పూర్తికాకపోవడం వల్ల ఆగిపోయిన నివాస పట్టా భూముల సమస్యకు కూడా తాజా నిర్ణయంతో శాశ్వత పరిష్కారం లభించింది. ప్రభుత్వం ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకున్న ఈ ప్రజానుకూల నిర్ణయాలను క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో అధికారులు కనీస బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. 22-ఏ సమస్యల పరిష్కార ప్రక్రియపై ప్రతిరోజూ నిరంతర మానిటరింగ్ (సమీక్ష) నిర్వహించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా సేవలు అందించాలని మంత్రి హెచ్చరించారు.

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి

ప్రయాణించిన తెలంగాణ మంత్రులు

- డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు- బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు- జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం





హైదరాబాద్,అక్టోబర్,03:తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

శబరిమల: హైకోర్టు పర్యవేక్షణలో పూజారుల ఎంపిక



తిరువనంతపురం: రాబోయే యాత్రా కాలానికి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం, మలికప్పురం ఆలయానికి ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియను ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు (టిడిబి)వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు అందిన 78 దరఖాస్తుల (శబరిమలకు 48 , మాలికపురానికి 30) పరిశీలన అనంతరం శబరిమలకు ఐదుగురు అభ్యర్థులను, మలిక్కాప్పురానికి ముగ్గురిని ఇంటర్వ్యూ కోసం ఎంపిక చేశారు. కొంతమంది అభ్యర్థులు రెండు జాబితాలలోనూ ఉండటంతో, ప్రస్తుత షార్ట్ లిస్ట్‌లో ఐదుగురు అభ్యర్థులు మిగిలారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా దేవస్థానం విజిలెన్స్ ఎస్పీ అభ్యర్థుల అనుభవ ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోజువారీ పూజలు నిర్వహించేందుకు అభ్యర్థులకు కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలని నిర్దేశించారు. వీరి ఎంపిక కమిటీలో ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు, ఇద్దరు బోర్డు సభ్యులు, దేవస్వం కమిషనర్, తాళమోన్ మఠానికి చెందిన సీనియర్, జూనియర్ అధి?కారులు ఉంటారు. హైకోర్టు నియమించిన పరిశీలకుడు, కేరళ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.జి. అరుణ్ కూడా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థుల అర్హత, అనుభవం ధృవీకరించేందుకు ఎంపిక ప్రక్రియ నిశిత పర్యవేక్షణలో సాగనుంది. ఈ ఇంటర్వ్యూలను అక్టోబర్ 5న తిరువనంతపురంలోని టీడీబీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించాలని, అనంతరం సన్నిధానంలో లాటరీ ద్వారా తుది ఎంపిక జరగాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ ఇంటర్వ్యూలో 90 మార్కులు ఉంటాయి. సాధారణ పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి 30 మార్కులు, సంస్కృతం, పూజ,తాంత్రిక కర్మకాండలకు 60 మార్కులు ఉంటాయి.

‘సత్యాగ్రహ’ డిజిటల్ ప్లాట్‌ఫామ్

ప్రారంభించిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,అక్టోబర్,03:దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సత్యాగ్రహ పేరుతో ఒక డిజిటల్ వేదికను న్యూఢిల్లీలో అధికారికంగా ప్రారంభించారు. శాంతియుత ప్రతిఘటన, అధికారాన్ని ప్రశ్నించడం, ప్రజా సమస్యలను బలంగా వినిపించడమే ఈ ప్లాట్‌ఫామ్ ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఈ వేదిక ద్వారా దేశంలోని ఏ మూలనైనా జరుగుతున్న నిరసనలు, ప్రజా ఉద్యమాల సమాచారాన్ని ఒకే డిజిటల్ మ్యాప్‌పైకి తీసుకురానున్నారు. ముఖ్యంగా భూమి హక్కులు, మహిళల భద్రత, దళితులు, గిరిజనులు, ఓబీసీల హక్కుల సమస్యలపై ఈ వేదిక ప్రత్యేక దృష్టి సారిస్తుంది. అంతేకాకుండా యువత, విద్యార్థులను వేధిస్తున్న విద్య, పరీక్షల నిర్వహణ, క్వశ్చన్ పేపర్ లీకేజీల వంటి కీలక సమస్యలకు కూడా ఈ ప్లాట్‌ఫామ్‌లో ప్రాధాన్యత కల్పించనున్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. “దేశవ్యాప్తంగా ఎంతోమంది తమ హక్కుల కోసం ఒంటరిగా పోరాడుతున్నారు. ఒంటరిగా లేచే గొంతుకను అణచివేయడం సులభం, అందుకే వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చి సంఘటితం చేయడానికే ఈ సత్యాగ్రహ వేదికను ప్రారంభించాం. ప్రజలు తమ సమస్యల తీవ్రత, ప్రాధాన్యత ఆధారంగా ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే, లోక్‌సభ ప్రతిపక్ష నేతగా పార్లమెంట్‌లోనూ, వీధుల్లోనూ వారి తరఫున పోరాడి న్యాయం జరిగేలా చూస్తాం” అని స్పష్టం చేశారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ



న్యూఢిల్లీ,అక్టోబర్,03:ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాం డ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఈసీని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనను జైల్లో పెట్టే వరకూ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాటి జంతర్ మంతర్ మార్చ్ లో సుమారు 3 వేల మంది పాల్గొన్నామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండి యా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాశ్ఫురాజ్ భట్టాచార్య తెలిపారు.ఈ సందర్భంగా తమపై పోలీసులు దాడి చేశారని వారు ఆరోపించారు. పోలీ సుల దాడిని ఖండించారు. నిన్నటి ప్రదర్శనలో జంతర్ మంతర్ వద్దకు ప్రదర్శనకారులు వెళ్లకుండా పోలీసులు మెట్రోస్టేషన్లు మూసివేశారని, బారికేడ్లు ఏర్పాటు మంది బలగాలతో ఆందోళనకారులను అడ్డుకున్నారని చెప్పారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, బృందా కారత్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సహా అన్ని పార్టీల నేతలను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని ఆరోపించారు.

కాంగోలో వణికిస్తోన్న ఎబోలా మహమ్మారి..

4వేల మందికిపైగా మృతి



న్యూఢిల్లీ,అక్టోబర్,03:కాంగోలో ఎబోలా మహమ్మారి విజృంభిస్తోంది. రోజురోజుకు అక్కడ కేసులు వేగంగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ఈ వ్యాధి బారినపడి మరణించిన వారి సంఖ్య 4వేలు దాటినట్టు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 8,300 కేసులు నిర్ధారించారు. వైరస్ బారిన పడినవారిలో ఏకంగా 4,018 మంది మరణించారు. దీంతో దేశంలో ఆందోళనకరవాతావరణం నెలకొంది. ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. వైరస్ సోకిందంటే ప్రాణాలు ఉంటాయా పోతాయా అని భయాందోళన చెందుతున్నారు. ఇక వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో కేసుల సంఖ్య మరింత పెరుగుతోంది. ఇదే సమయంలో బునియాలో ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టడంతో వ్యాధి కట్టడి చర్యలకు ఆటంకం కలిగింది. ఆరోగ్యకార్యకర్తల్లోనూ 50 మంది వైరస్ బారినపడినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో విధులు నిర్వహించేందుకు ఆరోగ్య కార్యకర్తలు సైతం వెనకడుగు వేస్తున్నారు.

కెప్టెన్ స్మిత్ ఆరోగ్యంపై గుడ్‌న్యూస్..

చికిత్సకు బాగా స్పందిస్తున్న పైలట్

కెప్టెన్ స్మిత్ ఆరోగ్య పరిస్థితిపై భారత రాయబార కార్యాలయం అప్‌డేట్-చికిత్సకు స్మిత్ బాగా స్పందిస్తున్నారని వెల్లడి-ఆయన ఆరోగ్యం మెరుగవుతోందని ప్రకనటన-కుటుంబంతో రాయబార కార్యాలయం టచ్‌లో ఉందని వెల్లడి-యూఏఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన భారత్



న్యూఢిల్లీ,అక్టోబర్,03:ఫ్లైదుబాయ్ విమానంలో ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు సాహసం చేసిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ వేగంగా కోలుకుంటున్నారు. చికిత్సకు ఆయన బాగా స్పందిస్తున్నారని యూఏఈలోని భారత రాయబార కార్యాలయం శనివారం తెలిపింది.తీవ్రంగా గాయపడినప్పటికీ స్మిత్ ధైర్యంగా ఎదుర్కొన్నారు. కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు లోపలికి వెళ్లి దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. స్మిత్‌కు ప్రాథమిక చికిత్స అందిస్తూ విమానాన్ని సౌదీ స్మిత్‌కు ప్రస్తుతం మెరుగైన వైద్యం అందుతోంది. ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక అధికారులతో భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోంది. స్మిత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఆయనకు అత్యుత్తమ వైద్యం అందిస్తున్న యూఏఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానంలో బుధవారం మరో పైలట్ స్మిత్‌పై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో విమానం ఒక్కసారిగా కిందకు దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడినప్పటికీ స్మిత్ ధైర్యంగా ఎదుర్కొన్నారు. కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు లోపలికి వెళ్లి దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. స్మిత్‌కు ప్రాథమిక చికిత్స అందిస్తూ విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా దించారు. స్మిత్‌తో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం వీడియో కాల్‌లో మాట్లాడారు. ఆయన ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రశంసించారు. స్మిత్ సాహసం ఎంతోమంది ప్రాణాలను కాపాడిందని చెప్పారు. దేశమంతా ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తోందని తెలిపారు. స్మిత్ సాహసాన్ని ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రశంసిస్తున్నారు.

జమ్ము ఆసుపత్రిలో ‘బురఖా’ వివాదం.. విద్యార్థుల నిరసన



శ్రీనగర్,అక్టోబర్,03:జమ్మూకశ్మీర్ లోని దోడా ప్రభుత్వ వైద్య కళాశాలలో బురఖా వివాదం చెలరేగింది. గైనకాలజీ విభాగంలోని లేబర్ రూమ్‌లోకి బురఖా ధరించిన తమను అనుమతించలేదని ఆరోపిస్తూ నర్సింగ్ ఇంటర్న్‌లు, విద్యార్థినులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం స్పందించింది. విచారణకు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్ 30న కొందరు నర్సింగ్ విద్యార్థినులు విధులకు హాజరయ్యారు. అయితే, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ మధు చిబ్, బురఖా ధరించిన కారణంగా తమను లేబర్ రూమ్‌లోకి రాకుండా అడ్డుకున్నారని విద్యార్థులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమ మత విశ్వాసాలను కించపరిచేలా ఆమె మాట్లాడారని, దీనిపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వారు విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ వివాదంపై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇర్ఫాన్ తసద్దుఖ్ స్పందించారు. ఇది కేవలం పొరపాటున జరిగిన ఘటన అని తెలిపారు. లేబర్ రూమ్ వంటి సున్నితమైన ప్రదేశాల్లో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, వదులుగా ఉండే దుస్తులపై ఆసుపత్రి గౌను ధరించాలని మాత్రమే ప్రొఫెసర్ సూచించారని ఆయన వివరించారు. విద్యార్థుల ఫిర్యాదుతో యాజమాన్యం ఏర్పాటు చేసిన కమిటీ రెండు రోజుల్లో నివేదిక సమర్పించనుంది. మరోవైపు, ఈ వివాదం రాజకీయంగానూ చర్చనీయాంశమైంది. హిజాబ్ ధరించడం వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయమని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ వ్యాఖ్యానించింది. యాజమాన్యం జోక్యంతో విద్యార్థులు తమ నిరసనను విరమించుకున్నారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నేర రహిత కమిషనరేటు గా మార్చడానికి

తమ వంతు కృషి : 10991 సి సి కెమెరాల ఏర్పాటు

కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 03 (డికే చాటింపు): 2017 నుండి 2026 వరకు కమ్యూనిటి కాంటాక్టు మరియు నేను సైతం క్రింద మొత్తం 10,991 సి.సి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలి అని పిలుపు ఇచ్చారు.సి.సి కెమెరాల ఏర్పాటులో నాణ్యమైనవి చూసి ఏర్పాటుచేయాల అని అన్నారు .గతంలో దొంగతనాలు , ఇతరుల పై దాడులు , ప్రజలకు తెలియకుండానే మోసం చేయు సంఘటనలు ఎన్నో జరిగినాయనీ వీటిలో చాలాకేసులలో రికవరి అయిన దాఖాలు చాలాతక్కువ , దొంగ దొరికిన అట్టి కేసులో ప్రాపర్టి రికవరి అవడం చాలాతక్కువగా ఉండేదన్నారు. ఇతరులపై దాడులు జరిగిన సమయంలో ఎవరు దాడులు చేసిని వారిని గుర్తుపట్టడం చాలా కష్టంగా ఉండేదనీ అన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ జనరద్దీ గల ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయి , వాణిజ్య వ్యాపార సాముదాయాలు అప్పటికన్న ప్రస్తుతం చాలా ఎక్కువగా అయ్యాయి, సినిమా దియేటర్లు , బంగారు దుకాణాలు, వస్త్ర వ్యాపారాలు , గ్యాస్ దుఖాణాలు, విధ్యాసంస్థలు, కాలేజీలు , యూనివర్సీటీ అపార్టుమెంట్లు , మొదలగునవి చాలా ఏర్పాటు కావడం జరిగింది. ఆ మార్పుకు అనుకూలంగా ఎక్కడ అభివృద్ధి జరుగలేదని. అభివృద్ధి అనేది నేరారహిత సమాజంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కావున ఈ నేరాల నుండి విముక్తి పోందాలటే ప్రతీ చోట వారి వారి పరిధిలో సి.సి కెమోరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే కొద్ది మాత్రంగానైనా నేరాలు అదుపులో పెట్టవచ్చు. అందుకోసం ప్రతి ఒక్కరు వారి వ్యక్తిగత ఆడాంబరాలకు (వృద్ధా ఖర్చు) లకు ఉపయోగించే ఖర్చులలో కొద్దిపాటి ఖర్చుతో తమ పరిధిలో సి.సి కెమోరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎంతో కొంత నేరాల నియంత్రణకు నీ వంతు సహయ సహకారాలు అందించిన వారు అవుతారని సూచించారు. సి.సి కెమోరాల వలన నేరాలు



అదుపు చేయడం జరుగుతుంది. నేరాలు చేసేవారు నేరాలు చేయకుండా ఉంటారు. నేరాలు చేసిన వారు ఈ సి.సి టీవి పుటేజీల ద్వారా తొందరగా దొరికి. అట్టి వస్తువులు వెంటనే రికవరి అవుతాయి. దొంగ తప్పించుకోవడానికి ఎలాంటి ఆస్కారం ఉండదని , నిజామాబాద్ లో మరీ ముఖ్యంగా హైదరాబాద్ లో ఎన్నో సంఘటనలలో నేరస్తులను త్వరగా పట్టుకోవడం జరిగిందన్నారు. స్వచందగా ఇంటి లోపల మరియు ఇంటి బయట మరియు వీధిలో అవసరం ఉన్న చోట సి.సి కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే ఏలాంటి నేరాలు జరుగ కుండా అరికట్టినవారు అవుతారు. నేరాలు జరిగినప్పుడు బాదపడేకంటే నేరాలు జరుగక ముందు ముందు జాగ్రత్తలు తీసుకోవడం మేలు. సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలని ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులు అని అభివర్ణించారు. దొంగతనాలు జరుగకుండా నివారించే పోలీసులు, ప్రాపార్టీ నియంత్రణ ఒక వ్యక్తి లేదా ప్రాణానికి గాని, ఆస్తికి గాని నివారించే భాధ్యత ప్రతివ్యక్తి యొక్క భాద్యత. భాధ్యతలలో భాగంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎంతో ఉపయోగ పడుతాయి అని తెలిపారు. చాలా కేసులలో సి.సి కెమోరాల పుటేజి ఎంతో ఉపయోగ పడుతుంది. కోర్టులో ఇలాంటి సాక్షాలు ఎంతో ఉపయోగ పడుతాయి. ఇంకొంత మంది ప్రత్యేకంగా మత పరమైన టెన్షన్ సృష్టించడానికి ఇంకొంత మంది ఇతరుల కులాలను, మతాలను కించపర్చుతూ , ఇంకొంత మంది మహిళల పై అసభ్యకరంగా ప్రవర్తించుట కాలేజీలలో ఈవ్ టీజింగ్ చేస్తు , శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నారు. ఇలాంటి చర్యల వలన " సైబర్ క్రైమ్ రేటు" రోజు రోజుకు పెరుగుతున్నది. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలంటే సి.సి కెమోరాలు ఎంత గానో ఉపయోగపడుతాయి. వాటి వలన నేరాలు అదుపులో ఉంచవచ్చు అని తెలిపారు.

సి.సి కెమోరాల వలన లాభాలు:

1) వ్యాపార వాణిజ్య సంస్థలు (బంగారు షాపులు, వస్త్ర దుఖాణాలు , ఎలక్ట్రికల్ షాపులు మొదలగునవి) షాపుల్లో సి.సి కెమోరాలు ఏర్పాటుతో పాటు షాపు బయట కూడా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలి. 2) ర్యాలీలు జరిగే ప్రాంతాలలో ప్రధాన కూడలీలలో ఎదైన ప్రాపర్టీలకు నష్టం జరిగిన అలాంటి దృష్యా లను తొందరగా పట్టు కోవచ్చును. 3) స్కూల్స్ / కాలేజీలలో జరిగే ఈవ్ టీజింగ్ మరియు ర్యాగింగ్ చేసేవారు చేయకుండా ఉండడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయి , కాలేజీ బయట వాహానలను ఇతరులు దొంగిలించిన లేదా డ్యామోజీ చేసిన , లేదా దాడులు జరిగిన ఈ సి.సి కెమెరాల సహాయంతో ఎంతో పసి కట్టవచ్చును. 4) బ్యాంక్ లో , ూవీ లలో లోపల మరియు బయట ప్రాంతాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో మెలు చేసిన వారు అవుతారు. కొన్ని ప్రాంతాలలో ఖాతా దురులను తమ దృష్టి మల్లించి వారి దగ్గర గల దబ్బులను దొంగిలిస్తున్నారు. ఖాతాదారులు ూవీ లలో కార్డులు తారుమారు కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉపయోగ పడుతాయి. సి.సి కెమెరాల వలన బ్యాంక్ ఉద్యోగులకు కూడా ఎంతో ఉపయోగ పడుతాయి, నేరాలు అదుపు చేసిన వారు అవుతారు. 5) దేవాలయాలలో , మసీ దులలో , చర్చి లలో గురుద్వారలలో తప్పకుండా



సి.సి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి. 6) సినిమా ధియోటర్లలో ప్రధానంగా లోపలి భాగంలో బాల్కనీ లో గేటు ఎంట్రన్స్ లలో , పార్కింగ్ స్థలం లో తప్పక సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 7) మహిళాల పై బంగారు ఆభరణాలు దొంగిలించకుండా సి.సి కెమోరాలు ఉపయోగపడుతాయి. 8) దారి దోపిడీలు జరుగకుండా ఎంతో పర్య వేక్షిస్తాయి. మరియు వారి ఆచూకీ లభ్యమౌతాయి. 9) వాహానాలు నిలుపు స్థలాలలో ఎవరు ఎవరి వాహానాలను తీసుకెల్దున్నారో పసిగట్టవచ్చును. 10) రాత్రి / ఉదయం సమయంలో జరిగే దొంగత నాలను అరికట్ట వచ్చును. 11) అపార్టుమెంట్లు / హాస్పిటల్స్ లలో కూడా లోపల మరియు వాహానాల పార్కింగ్ స్థలాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. 12) ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాధాలను అరికట్ట వచ్చును. ప్రమాధం జరిగిన సమయంలో ఎవరి తప్పో వారి పై చర్యలు తీసు కొనబడును. ట్రాఫిక్ జామ్ ను కూడా నియంత్రించవచ్చును. 13) క్రీడా మైదానాలలో జరిగే చిన్న చిన్న సంఘటలను అరి కట్టవచ్చును. నేరాలు చేసిన వారిని అతి తక్కువ సమయంలో పట్టుకొనవచ్చు అని వివరించారు.

రేవంతుద్దీన్ దేవాలయాల మీద దాడులు ఆపేలా చర్యలు తీసుకోకపోతే

తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది

-సంతోషిమాత దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్.-రేవంతుద్దీన్ గా మతం మార్చుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు -కానీ ఈ చిచ్చును ఆపాల్సిన బాధ్యత మీ మీద ఉంది.-హిందువుల సహనాన్ని ఓపికను పరీక్షించవద్దు : ఎంపీ ఈటల రాజేందర్.



ఎల్బీనగర్, అక్టోబర్ 3 (డీకే చాటింపు)

సంతోషిమాత దేవాలయంలో పూజలు జరుగుతున్న సమయంలో అన్సారీ అనే ఉన్మాది దాడి చేశారు. ఈ దాడి మొదటిది కాదు చివరిది కూడా కాదేమో అని నాకనిపిస్తుంది. ఎందుకంటే 19 దేవాలయాల మీద దాడి జరిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని. దాడి చేసిన వారిని సైకో, ఉన్మాది అని చెప్పి వారి వెనుక ఉన్న వారిని పట్టుకోవడంలో వైఫల్యం చెందారు. ఈ సైకోలను తయారు చేస్తున్న వారిని గుర్తించాలని. పరాయి మతాల మీద విషం చిమ్మే, రెచ్చగొట్టే ప్రసంగాలు జరుగుతున్న కేంద్రాలను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

రెచ్చిపోతున్న ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి. అమెరికాలాంటి అగ్ర దేశం మీద కూడా ఈ ఉన్మాదులు దాడి చేసి ట్విన్ టవర్స్ ను కూల్చివేశారు. ఒమన్ దేశస్థుడైన కోపైలెట్ విమానాన్ని హైజాక్ చేసి ఇజ్రాయిల్లో నరమేధం సృష్టించాలని ప్రయత్నం చేస్తే భారతమాత ముద్దుబిడ్డ పైలెట్ ప్రాణాలకు తెగించి కాపాడారని ఇది హిందువుల సంస్కృతి అని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎంత హింస విధ్వంసం నరమేధం జరుగుతుందో ప్రతిరోజు చూస్తున్నాం.అని. కాబట్టి పోలీసులు అన్సారి మీద కేసు పెట్టడం కాకుండా వారి వెనక రెచ్చగొడుతున్న వారిని పట్టుకుని శిక్షించాలని. ముఖ్యమంత్రి నేను రేవంత్ రెడ్డిని కాదు రేవంతుద్దీన్ అని చెప్పుకునే స్థాయికి దిగజారి పోయారని.రేవంత్ రెడ్డి ఈ చిచ్చును ఆపాల్సిన బాధ్యత మీ మీద ఉందని. అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు వీటిని ఆపకపోతే రాబోయే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నా అని లేదంటే మీ భరతం పట్టడం ఖాయం అన్నారు. ఒక సైకో ఒక ఉన్మాది సంతోషిమాత దేవాలయంలో దాడి చేశాడు. ఈ దాడి మొదటిది కాదు, ఇప్పటికే ఇరవై ఆలయాలకు పైగా దాడులు జరిగాయి. హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారు. మన హృదయాలను గాయపరుస్తున్నారు. సీఎం కుర్చీలో కూర్చున్న రేవంత్ నా పేరు రేవంత్ రెడ్డి కాదు రేవంతుద్దీన్ అని చెప్పుకుంటున్నారు. మీరు మతం మార్చుకోని సుంతి చేసుకున్న మాకేం అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు . కానీ అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని మర్చిపోవద్దు అని గుర్తు చేశారు . ధార్మిక సంస్థలలో మత ప్రబోధకుల ప్రోత్బలంతోనే ఈ దాడులు జరుగుతున్నాయని. హిందూ ధర్మం ప్రపంచానికే ఆదర్శం. ఇతర దేశస్థులు కూడా మన ధర్మాన్ని ఆచరిస్తున్నారు . నాగరికతను మానవత్వాన్ని నేర్పించిన దేశం భారత దేశం అని అన్నారు. దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి శిక్షించడం మాత్రమే కోరుకోవడం లేదు. ఇలా చేయడానికి కారణమైన వారు, ప్రసంగాలతో రెచ్చగొట్టే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న. చిన్న వయసు నుంచే పరమతం మీద విద్వేషం నింపుతున్న వారిని అరికట్టాలి. వాటిని ఆపకపోతే తీవ్ర నష్టం జరుగుతుందని. అగ్రగామి దేశం అమెరికాలో ట్విన్ టవర్స్ సైతం కూల్చివేసింది ఈ ఉన్మాదంఅని. ప్రపంచమే దీనిపై ఆలోచన చేస్తున్నా విషయం గుర్తుకు రాలేదా . మన పైలట్ ను చంపి విమానాన్ని హైజాక్ చేసి ట్విన్ టవర్స్ ఉన్మాదం మళ్ళీ చేద్దామని ప్రయత్నం చేస్తే మన భారత మాత ముద్దుబిడ్డ ప్రాణాలకు తెగించి పోరాడారని . ఒమన్ జాతీయుడు అయిన కో పైలెట్ కి వాడి మతం మీద వాడికి విశ్వాసం ఉండవచ్చు, కానీ పక్క వాడి విశ్వాసం మీద దాడి చేసే అధికారం నీకెవరు ఇచ్చాడ్రా అని ప్రశ్నించారు. ఐసిస్ పేరుమీద జరుగుతున్న నరమేధం చూస్తున్నాం. ఇదే దిల్సుక్ నగర్ లో బాంబులు పేల్చింది ఎవరు, గోకుల్ చాట్, లుంబిని పార్క్ వద్ద నరమేధం సృష్టించింది దాని వెనుక ఉన్నది ఎవరు అనే చరిత్ర మన కళ్ళ ముందు ఉంది. భారత జాతి ప్రశాంతత కోరుకుంటుంది. పరమత సహనంతో ఉంటుందని. ఆ సహనం ఓపికను పరీక్షించవద్దు అని హెచ్చరిస్తున్నా అని గుర్తు చేశారు . ఈదాడులను ప్రోత్సహించే వారిని సహించేది లేదని. అన్ని వర్గాల ప్రజల ప్రాణాలు ఆస్తులు విశ్వాసాలు కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉందని. అలా చేయకుండా వారిని ప్రోత్సహిస్తే సరికాదు అని హెచ్చరిస్తున్న అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాసరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులుచీకోటి ప్రవీణ్ కుమార్, మొగుళ్ళ ఉపేందర్ గుప్తా మాజీ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితా కోసం

పకడ్బందీగా ఎస్.ఐ.ఆర్ అమలు

ఎన్నికల జాబితా పరిశీలకులు టీ.కే.శ్రీదేవి పోలింగ్ కేంద్రాల సందర్శన

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (డీకే చాటింపు): అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండేలా తుది ఓటరు జాబితా రూపొందేలా సమిష్టిగా కృషి చేయాలని ఎన్నికల జాబితా పరిశీలకులు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణ ప్రణాళికా విభాగం సంచాలకులు టీ.కే.శ్రీదేవి నూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో కీలకమైనందున అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తప్పిపోకుండా, అదే సమయంలో అనర్హులకు జాబితాలో చోటు లేకుండా ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శనివారం ఆమె ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ జి.లహరి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాలతో కలిసి ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని మామిడిపల్లిలో గల 39వ పోలింగ్ స్టేషన్ ను, ఆర్మూర్ లోని 88వ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్.ఐ.ఆర్ అమలు తీరు గురించి, వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసిన విధానాన్ని నిశితంగా పరిశీలన జరిపారు. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎన్ని హియరింగ్ లు పూర్తయ్యాయి, ఎలా విచారణ జరుపుతున్నారు, ఏయే ధృవీకరణ పత్రాలను స్వీకరించారు, ఎంత మంది అన్ మ్యాపింగ్ ఓటర్లు ఉన్నారు, అనామలిస్ జాబితాలో ఉన్న ఓటర్లు ఎంతమంది తదితర వివరాలను బీ.ఎల్.ఓలు రాంశంకర్, ప్రవళికలను అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ సక్రమంగా నమోదు చేయడం పట్ల ఎన్నికల జాబితా పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికారులతో (ఈ.ఆర్.ఓ), గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల జాబితా పరిశీలకులు టీ.కే.శ్రీదేవి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఒక్కో నియోజకవర్గం వారీగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరుతెన్నుల గురించి ఈ.ఆర్.ఓలను అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ అర్బన్ సహా మరికొన్ని సెగ్మెంట్లలో అన్ మ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడాన్ని గమనించిన పరిశీలకులు, అందుకు గల కారణాలను కేటగిరీ వారీగా వివరిస్తూ సమగ్ర జాబితాను సమర్పించాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో బీ.ఎల్.ఓల పనితీరును పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఈ.ఆర్.ఓలకు సూచించారు.



డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బీ.ఎల్.ఓలు సమయ పాలన పాటిస్తూ, ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను ఉద్దేశించి పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ, పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా తోడ్పాటును అందించా లన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎక్కడైనా పొరపాట్లు, తప్పిదాలను గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన బాధ్యత కేవలం అధికార యంత్రాంగం, ఎన్నికల సంఘంది మాత్రమే అని భావించకుండా, అందరూ భాగస్వాము లైనప్పుడే నిజమైన పారదర్శక జాబితా రూపొందుతుందని అన్నారు. రాజకీయ పార్టీల తరపున బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో బీ.ఎల్.ఓలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అదే సమయంలో అనర్హుల పేర్లు తొలగించబడేలా అంకిత భావంతో కృషి చేయాలని, ఈ బాధ్యతను బృహత్తర కార్యంగా భావిస్తూ సమర్ధవంతంగా నిర్వర్తించాలని హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రవీందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓ లు, సంబంధిత శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో అక్రమ సర్వేపై ప్లాట్ల యజమానుల ఆగ్రహం

-నోటీసులు ఇవ్వకుండా ఏడీ సర్వేయర్ సర్వే చేయడం చట్ట విరుద్ధం

-సర్వే నెం. 806లో 121 నుండి 165 వరకు గల ప్లాట్ల కొనుగోలుదారుల ఆవేదన

-తప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

మహేశ్వరం, అక్టోబర్ 3: (డీకే చాటింపు) రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలోని సర్వే నెం. 806 మరియు దాని పరిసర సర్వే నంబర్లలో ఏడీ సర్వేయర్ ఏకపక్షంగా, చట్ట విరుద్ధంగా సర్వే నిర్వహించారని బాధిత ప్లాట్ల యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నిర్వహించిన ఈ సర్వేను వెంటనే రద్దు చేయాలని నాదర్‌గుల్ లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి తోట రాం రెడ్డి, ఇతర ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ.. బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్లు 794, 795, 796, 803, 804, 805, 806, 807లలో ఉన్న ప్రైవేట్ లేఅవుట్‌లోని ప్లాట్ నంబర్లు 121 నుండి 165 వరకు, ప్లాట్ నంబర్ 169లను తాము 1990 నుండి 2005 మధ్య కాలంలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. అన్ని అనుమతులతో హద్దులు ఏర్పాటు చేసుకుని, ఇండ్లు, ప్రహరీ గోడలు నిర్మించుకుని దశాబ్దాలుగా ప్రశాంతంగా అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం మన్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి, ఇప్పటికే లే అవుట్‌గా మారిన సర్వే నెం. 806 భూములకు అక్రమంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందారని ఆరోపించారు. ఈ పాస్ పుస్తకాల ఆధారంగా వారు 121 నుండి 165 వరకు గల ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశించి తమను బెదిరిస్తున్నారని వాపోయారు.సరిహద్దు ప్లాట్ల యజమానులకు, తాసిల్దార్ కు కనీసం సమాచారం ఇవ్వకుండా, ఏడీ సర్వేయర్ సర్వే చేయడం తీవ్ర అభ్యంతరకరమని, ఇది బాధితుల హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్లాట్ నెం.121 నుండి 165 వరకు నిర్వహించిన ఏడీ సర్వేను వెంటనే రద్దు చేయాలని కోరారు. అదే విధంగా సర్వే నెం. 806పై తప్పుడు పత్రాలతో గడ్డం వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు పొందిన పట్టాదార్ పాస్ పుస్తకంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు తగిన భద్రత కల్పించి, నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను క్లియర్ చేయాలని కోరారు.



వ్యక్తిగత వ్యాపార రుణాల దరఖాస్తులపై ఒకరోజు శిక్షణ



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 03 (డీకే చాటింపు):నిజామాబాద్ జిల్లా పరిధిలో ద్వారా మహిళలకు, సంఘం సభ్యులకు వ్యక్తిగత వ్యాపార రుణాల దరఖాస్తులపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఐ డి ఓ సి సమావేశం మందిరంలో డీ ఆర్ డి ఒ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయన్న ప్రారంభించారు.ఇట్టి శిక్షణలో జిల్లా లోని ఏ పి ఎం, సి సి లకు సమగ్ర దరఖాస్తు శిక్షణ ఇచ్చారు. మండలాల వారిగా సమీక్షించి సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఈ నెల 07 నుండి 18 వరకు హైద్రాబాద్ లోని గ్రౌండ్ లో మహిళా సంఘాల వారు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయాల కోసం తెలంగాణ సారస్ ఫెయిర్ నిర్వ హించడం జరుగు తుందని జిల్లా నుండి పెద్ద ఎత్తున భాగస్వామం ఉండాలని అన్నారు.ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు.ఇట్టి సమావేశంలో డీ పి ఎం లు మోహన్,సంధ్యారాణి ఏపీ డి మధుసూదన్ అధికారులు .డాక్టర్ నందన్ రెడ్డి పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం,అక్టోబర్,4, 2026

సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉద్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశారు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...



బెల్లంపల్లి (డీకే చాటింపు) ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్లో లయ న్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పి.సత్యనారాయణ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 215 మందికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. వీరిలో 23 మందికి కంటి ఆపరేషన్లు, 76 మందికి కంటి అద్దాలుగా గుర్తించడం జరిగింది. ఈ ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకోదల్చుకున్న వారు పి.సత్యనారాయణ కంటి ఆసుపత్రి కి ఓటర్ ఐడి కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణురాలు అంజలి, క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాకర్, సెక్రటరీ ఈగ వెంకటస్వామి, జెడ్ సి తిరుపతిరెడ్డి, కట్కూరి సత్యనారాయణ కంటి ఆసుపత్రి ట్రస్టు కుక్కల నరసయ్య, ఆర్ సి సెక్రటరీ లయన్ అరికిల్ల రాజన్న, 14వ వార్డుకౌన్సిలర్ చింతల వసంత, 16వ వార్డు కౌన్సిలర్ మత్తమారి రాయమల్లు, స్కూల్ కరస్పాండెంట్ వంగాల ఉమారాణి, హెచ్ఎం వంగల చక్రపాణి, పాఠశాల ఉపాధ్యాయిలు,విద్యార్థులు,పాల్గొన్నారు

తిలక్ వాకర్స్ సేవలు అభినందనీయం..

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్...



బెల్లంపల్లి (డీకే చాటింపు)తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు అభిననియమని మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ అన్నారు.
శుక్రవారం రాత్రి రాంజీ గోండు లో నిర్వహించిన తిలక్ వాకర్స్ 4వ వార్షికోత్సవ వేడుకలులో దావ స్వాతి,. రూరల్ సీఐ, హనుక్, టిఫిసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కౌన్సిలర్ కంకటి ప్రణిత శ్రీనివాస్ లు పాల్గొన్నారు. తిలక్ వాకర్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి కంటే వాడ నగేష్ వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో నూతనంగా అనపూర్ణ పథకం ప్రారభించారు. ఈ కార్యక్రమం లో తిలక్ వాకర్స్ అధ్యక్షులు రంగ రామన్న, కోశాధికారి కజ్జం రమేష్ , వ్యవస్థాపక అధ్యక్షులు రత్నం రాజన్న,సభ్యులు కోడి రమేష్, పోలు శ్రీనివాస్, వెంకటరాజం, రాజ్ కుమార్, గంట శ్రీనివాస్, లింగయ్య, సత్తెయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ అభివృద్ధికి అడ్డుపడొద్దు.

చిల్లర రాజకీయం మానాలి

విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకుడు మందుల బాలు



ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 03 (డీకే చాటింపు): ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిని అడ్డుకోవటానికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ లో ప్రతి పక్ష పార్టీలకు హితవు పలికారు.ప్రతిపక్షాలు తమ స్వార్థ రాజకీయాల కోసం నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవద్దని, చిల్లర రాజకీయాలు మానుకొని సహకరించాలని ఆర్మూర్ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ?ఇటీవల నియోజకవర్గంలో నిర్వహించిన రెండు పడక గదుల (డబుల్ బెడ్‌రూమ్) ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, అధికారుల ప్రత్యక్ష సమక్షంలోనే జరిగిందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందేందుకు ఆఖరి రోజు కావడంతో, అర్హులైన పేద ప్రజలకు ఎలాగైనా లబ్ధి చేకూరాలనే సదుద్దేశంతోనే ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని మంత్రిని ఒప్పించి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రజాప్రయోజనం కోసం ఆరాటపడి ఇండ్లు అందించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి అభినందనలు తెలపాల్సింది పోయి, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు అవకతవకలు జరిగాయంటూ అసత్యపు నిందలు వేయడం విచారకరమన్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ కార్యాలయం ఒకే ప్రాంగణంలో ఉండటం వల్ల ప్రజలకు పాలనాపరమైన పనులకు ఎంతో వెసులు బాటు కలుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే రాజకీయాలకతీతంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ నిధులు మంజూరు చేయిస్తుంటే, దమ్ముంటే తాము కూడా నిధులు తీసుకురావాలి తప్ప, వచ్చిన నిధులను నిలిపివేసే కుట్రలు చేయడం సరికాదని హితవు పలికారు. పట్టణం నడిబొడ్డున మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలు, అలాగే పట్టణ శివారు ప్రాంతంలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. కాంగ్రెస్ నాయకులకు అవినీతి పనులు చేయడం అలవాటుగా మారిందని, కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూతన శ్రీనివాస్ రెడ్డి, పుల్కం వేణు, వివేక్, కలిగోట్ గంగాధర్, రంగన్న, ఉదయ్ గౌడ్, కలిగొట్ ప్రశాంత్, ఆకుల రాజు, కౌన్సిలర్లు యామాద్రి భాస్కర్, బొట్టు రాజు, పాన్ శీను, అరుణ్, దొండిశ్వర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

స్మిత్ మచ్చర్ సాహసం దేశకీర్తిని పెంచింది

-ఆపద్బాంధవా..త్వరగా కోలుకో..!

-నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులుప్లా కార్డులతో ప్రదర్శన...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆపద్బాంధవా...త్వరగా కోలుకో అంటూ ప్లా కార్డులతో శనివారం ప్రదర్శన నిర్వహించారు.విమానంలో ఉగ్రవాదుల కుట్రలను సాహసంతో ఎదుర్కొని ప్రాణాలకు తెగించి170 మంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ త్వరగా కోలుకోవాలని..సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్లా కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరి ప్రాణాలను కాపాడడమే అంతిమ లక్ష్యంగా కృషిచేసిన స్మిత్ మచ్చర్ సాహసం భారతదేశ కీర్తిని పెంచిందని అన్నారు.ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని,తిరిగి ప్రజా సేవలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.
భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ మధుసూదన్ రావు,భాను ప్రకాష్,మంగళ, లక్ష్మణ్,ప్రతాప్,నరసింహ, రఘురాం రెడ్డి,నిర్మల,శశిరేఖ, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ సిఐ బదిలీ... కొత్త సిఐ గా శ్రీకాంత్ గౌడ్



ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 3(డీకే చాటింపు)..... నిజామాబాదు జిల్లా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ గౌడ్ బదిలీ అయ్యారు గత రెండేళ్లకు పైగా ఆర్మూర్ లో విధులు నిర్వహించిన అయనను నిజామాబాదు టౌన్ సర్కిల్ కు బదిలీ చేస్తూ ఉన్నంతధికారులు ఉత్తర్వులు జారీ చేసారు హైదరాబాద్ ఒడిమెట్రో పోలీస్ స్టేషన్ వాటర్ సప్లై అండ్ సివరెజ్ బోర్డు లో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ గౌడ్ కొత్త సీఐ గా నియమించారు సత్యనారాయణ గౌడ్ పని చేసిన రోజుల్లో ప్రజలకు ఎన్నో సేవలు అందించారాని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వినాయక నిమజ్జల సమయం లో లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా వ్యవహించారాని పట్టణ ప్రజలు గుర్తు చేస్తున్నారు

లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం:మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ప్రతినిధి అక్టోబర్ 03(డీకే చాటింపు): మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా తిలక్ గార్డెన్ చౌరస్తాలోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల గారు మాట్లాడుతూ.. దేశం కోసం లాల్ బహదూర్ శాస్త్రి గారు చేసిన సేవలు, ఆయన చూపిన నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.“జై జవాన్.. జై కిసాన్” అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశ ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను శాస్త్రి గారు చాటి చెప్పారని గణేష్ బిగాల అన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాష్,సుజిత్ సింగ్,జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోనల్ ,రాష్ట్రస్థాయి పోటీలకు కాసిపేట గురుకుల విద్యార్థులు ఎంపిక



బెల్లంపల్లి (డీకే చాటింపు) ఎస్ .జి .ఎఫ్ అండర్ – 14,17 ,19 కేటగిరీలలో జిల్లా మరియు జోనల్ స్థాయిలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో తెలంగాణ సాంఘీక సంక్షేమ పాఠశాల మరియు కళాశాల కాసిపేట గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి , జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వూటూరి సంతోష్ కుమార్ తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో జి. కిరణ్,మధు , టి.సిద్దార్థ జోనల్ స్థాయి పోటీలకు మరియు డి.చైతన్య సాఫ్ట్ బాల్ ,బి.అద్విక్ చదరంగం, బి.తిరుపతి హ్యాండ్ బాల్ మరియు ఎ.చైతన్య కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు,ఈ కార్యక్రమం లో పిడి. హరీష్ ,పిఇటి రాజేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రిటిష్ పాలకుల సింహస్వప్నం!

లాలా లజపతిరాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయి. ఆనాటి భారతీయులను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. ఆయన పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు కావడానికి ప్రేరణ కలిగించింది. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవునిగా లాలాజీ పూజలు అందుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించారు. లాలా మాట నిజం అయింది. అయన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. స్వదేశీ ఉద్యమం, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయ పరచిన భారత జాతీయ అగ్ర నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరు. ఒకే భావాలు కలిగిన స్వాతంత్ర్య సమర యోధులైన లాలా లజపత్ రాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ లను ''లాల్ బాల్ పాల్'' అని పిలిచేవారు.లాలా లజపత్ రాయ్ పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జన్మించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరిగా చిరస్థాయిగా నిలిచి పోయారు.

ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలి...

-మైనింగ్ శాఖపై ప్రత్యేక దృష్టి... -దిశ సమావేశంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ... -జిల్లా కలెక్టర్ ప్రియాంకతో పాటు పాల్గొన్న వివిధ శాఖల అధికారులు... -వ్యవసాయ రంగంలో ప్రధానమంత్రి పీఎండీకేవై కార్యక్రమం కింద జిల్లాకు ప్రథమ స్థాయి అవార్డు లభించడంపై జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించిన ఎంపీ... -వివిధ శాఖల అభివృద్ధి పనులపై వివరించిన జిల్లా అధికారులు...





నారాయణపేట,(డీకే చాటింపు): రైతులు,మహిళలు, విద్యార్థులు,ఇతర వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని మహబూబ్ నగర్ ఎంపీ,జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ)చైర్మన్ డీకే అరుణ సూచించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన దిశ కమిటీ సమావేశానికి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ ప్రియాంకతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో, కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాల లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పథకాల అమలును క్షేత్రస్థాయి వరకు పకడ్బందీగా తీసుకెళ్లడంతో పాటు నిర్ణీత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ప్రధానమంత్రి పీఎండీకేవై కార్యక్రమం కింద జిల్లాకు ప్రథమ స్థాయి అవార్డు లభించడం అభినందనీయమని పేర్కొంటూ ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్,అధికార యంత్రాంగాన్ని ఎంపీ అభినందించారు.ఇదే స్ఫూర్తితో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలని ఆకాంక్షించారు. నారాయణపేట ఆస్పిరేషనల్ జిల్లాగా కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వివిధ శాఖల అభివృద్ధి పనులపై...

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకట్ రాములు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన, కొనసాగుతున్న పనుల వివరాలను వివరించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన రహదారి పనులపై ఈఈ అశోక్ వివరాలు సమర్పించారు.

ఆస్పిరేషనల్ బ్లాక్ నర్వ మండలంలో సూచికల ఆధారంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయకర్త బాలాజీ వివరించారు.నర్వ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల అవసరాన్ని ఎంపీ దృష్టికి తీసుకురాగా,దీనిపై అవసరమైన చర్యలు పరిశీలించాలన్నారు. భారత్‌మాల ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులపై ఎంపీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 600 ఎకరాల్లో 1,500 మంది రైతులు ఉండగా సుమారు150 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆర్డీవో రమేష్ తెలిపారు.రూ.217 కోట్ల నష్టపరిహారానికి గాను రూ. 184 కోట్లు చెల్లించినట్లు వివరించారు.నష్టపరిహారం రేటు తక్కువగా ఉందన్న కారణంతో కొందరు రైతులు పరిహారం స్వీకరించలేదని తెలిపారు.భూసేకరణలో ఉన్న సమస్యలను పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని, రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 151 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని విద్యుత్ శాఖ ఎస్ఈ నవీన్ తెలిపారు.వీటిలో 49 సర్వీసులు విడుదల కాగా, 162.32 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటైనట్లు తెలిపారు.సర్వీసులు పొందిన 49 మంది లబ్ధిదారులు సబ్సిడీకి అర్హత పొందినట్లు తెలిపారు.పీఎం- కుసుమ్ పథకం కింద 24 ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించగా,వాటిలో 3 ప్రాజెక్టులకు అనుమతులు లభించినట్లు వివరించారు.

ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంపై...

ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు.ఇళ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించి మొత్తం15 పనుల్లో 7 పనులు పూర్తయ్యాయని, 8 పనులు పురోగతిలో ఉన్నాయని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు.ఫేజ్- 1లోని15 పనుల్లో 8 పనులు పూర్తయ్యాయని,ఒక పని ప్రారంభం కావాల్సి ఉందని వివరించారు.

మైనింగ్ శాఖపై...

జిల్లాలో మైనింగ్ ద్వారా సమకూరుతున్న ఆదాయం, ఇసుక రవాణాకు ఇస్తున్న అనుమతులపై ఎంపీ వివరాలు కోరారు.ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొంటూ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు.ఉట్కూర్ మండలం వల్లంపల్లి రోడ్డు నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని పీఆర్ఈఈ అశోక్‌ను ఎంపీ ఆదేశించారు. నారాయణపేట-మక్తల్ రోడ్డు పనుల ప్రారంభంపై కమిటీ సభ్యులు అడగగా పనులు ప్రారంభమయ్యే వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్యను ఆదేశించారు.ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద జిల్లాలో నిర్మిస్తున్న, నిర్మించాల్సిన రహదారుల వివరాలను పీఆర్ ఈఈ అశోక్ వివరించారు.జిల్లాలో అటవీ శాఖ పరిధిలోని నర్సరీలు,నాటిన మొక్కల వివరాలను అటవీ శాఖ అధికారి వివరించారు. తిరుమలపూర్ వద్ద బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులపై పరిశీలించాలని ఎంపీ సూచించారు.

నారాయణపేట మున్సిపాలిటీలో అమృత్ పథకం కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ వివరాలు వెల్లడించారు.ఆసుపత్రిలో 6,500 ఇన్‌పేషెంట్ కేసులు నమోదయ్యాయని,అక్టోబర్ నుంచి ఇప్పటివరకు సుమారు 4వేల శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. సాంకేతిక,సాంకేతికేతర విభాగాల్లో 34 కేటగిరీలకు సంబంధించి154 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. నియామక ప్రక్రియ పూర్తయిందని,త్వరలో జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామని వివరించారు.

జిల్లాలో అక్షరాస్యత జిల్లాలో అక్షరాస్యత రేటు 49.93 శాతం,మహిళల అక్షరాస్యత రేటు39.72 శాతంగా ఉందని పేర్కొన్నారు.జిల్లాలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి,సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఈసమావేశంలో జిల్లా పంచాయతీ,వైద్య ఆరోగ్య శాఖ,వ్యవసాయ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ,గృహ నిర్మాణ,పంచాయతీ రాజ్, విద్యా శాఖ,డీ డబ్ల్యూ ఓ, ఎస్పీ అభివృద్ధి,ఆర్ బ్యూఎస్,పౌర సరఫరాల శాఖ, నాబార్డు,మైనింగ్ శాఖ,పశు సంవర్ధక,మత్స్యశాఖ, భూగర్భ జల వనరుల శాఖ, చీఫ్ ప్లానింగ్,ఉద్యాన శాఖ, ఇరిగేషన్,కార్మిక శాఖ, నేషనల్ హైవే,ఆర్‌డబి శాఖల ద్వారా చేపట్టిన పనుల గురించి ఆయా శాఖల అధికారులు క్లుప్తంగా వివరించారు.

పదవిలో లేకున్నా ప్రారంభోస్తావాలా..!?

- వేరుశనగ సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమం... - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌తోనే ప్రారంభోత్సవం...

- అధికారుల తీరుపై బీసీ నాయకుల ఆగ్రహం...



నారాయణపేట,(డీకే చాటింపు): రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 100శాతం సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. విశేషమేమిటంటే..రైతుల ప్రయోజనాల కంటే ఈకార్యక్రమంలో ప్రోటోకాల్ అంశమే తాజాగా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది..!?నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసినప్పటికీ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్‌తోనేఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు ప్రారంభించడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

అధికారిక కార్యక్రమాల్లో ప్రస్తుత పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల ఎన్నికైన ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా,మాజీ పదవుల్లో ఉన్న వారితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం వెనుక అధికారుల ఉద్దేశం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ప్రోటోకాల్ ను పక్కన పెట్టిన వ్యవసాయ అధికారులు

ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రోటోకాల్ విషయంలో అధికారులు స్పష్టమైన నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ,వాటిని పక్కన పెట్టి మాజీ ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నారాయణపేట నియోజకవర్గం లోని బీసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న కాంత్ కుమార్ వంటి ఎన్నికైన ప్రస్తుత పదవిలో ఉన్న నాయకు లకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వకుండా మాజీ చైర్మన్‌తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల బీసీ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

విచిత్రమైన ప్రోటోకాల్

"పదవి ఉన్నప్పుడు ఒక రకమైన ప్రోటోకాల్..!పదవి ముగిసిన తర్వాత కూడా అదే ప్రాధాన్యత ఎందుకు..!?" అని బీసీ నాయకులు నిలదీస్తున్నారు. ప్రభుత్వం ప్రజల కోసంనిర్వహించే కార్యక్రమాల్లో వ్యక్తుల ప్రాధాన్యత కాకుండా పదవికి,ప్రోటోకాల్‌కు,ప్రభుత్వ నిబంధనలకు ప్రాధాన్యత ఉండాలని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులు,సహకార సంఘాల నాయకులు,బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కార్యక్రమాలకు హాజరైనప్పటికీ వారిని పక్కన పెట్టి మాజీ చైర్మన్‌తోనే ప్రారంభోత్సవాలు చేయడం అధికారుల వైఖరిపై అనుమానాలకు తావిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

మార్కెట్ కమిటీ పాలకవర్గం కొనసాగింపుపై లేని స్పష్టత..

ఇకమార్కెట్ కమిటీ పాలకవర్గం కొనసాగింపు అంశం కూడా నారాయణపేట రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చకు వచ్చింది.గత పాలక



వర్గం కొనసాగింపునకు సంబంధించి తాజా మాజీ చైర్మన్ ప్రయత్నాలు చేసినట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, రాష్ట్రంలోని వివిధ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలనే అధిష్ఠానం, ప్రభుత్వ ఆలోచనల నేపథ్యంలో పాత పాలకవర్గాన్ని కొనసాగించే అవకాశాలకు బ్రేక్ పడినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తున్న సమయంలో పాత పాలకవర్గాన్ని కొనసాగించాలన్న ప్రయత్నాలకు అనుకూల ఫలితం రాకపోవడంతో తాజా మాజీ చైర్మన్‌కు నిరాశే ఎదురైందనే చర్చ కూడా వినిపిస్తోంది.

అయితే పదవులు ఎవరికొచ్చినా.. ఎవరి పదవీకాలం ముగిసినా ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ మాత్రం వ్యక్తుల ఇష్టానుసారం మారకూడదని బీసీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.అధికారులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ప్రస్తుత ప్రజాప్రతినిధులు,ప్రస్తుత పదవుల్లో ఉన్న సహకార సంఘాల నాయకులకు తగిన గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

మాజీలు గౌరవానికి అర్హులే..

"మాజీలు గౌరవానికి అర్హులే..

కానీ ప్రస్తుత పదవుల్లో ఉన్న వారిని పక్కన పెట్టి మాజీ వ్యక్తుల చేతుల మీదుగా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రారంభించడం మాత్రం అంగీకరించేది లేదు"అని బీసీ నాయకులు ఘాటుగా వ్యాఖ్యానిస్తున్నారు.రైతులకు సంబంధించిన కార్యక్రమాలను రాజకీయ ఆధిపత్య ప్రదర్శనలకు వేదికగా మార్చకుండా, రైతుల సంక్షేమమే కేంద్రబిందువుగా అధికారులు వ్యవహరించాలని వారు కోరుతున్నారు.ఇకనైనా అధికారులు ప్రోటోకాల్ విషయంలో స్పష్టమైన విధానాన్ని పాటించి, ఎవరి పదవి ప్రస్తుతమో..ఎవరు మాజీనో గుర్తించి కార్యక్రమాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారదను కలిసిన ఎమ్మెల్యే



జనగామ/పాలకుర్తి అక్టోబర్ 3 డీకే చాటింపు జిల్లా ప్రతినిధిహైదరాబాద్‌లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద ని జనగామ జిల్లా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు సంయుక్తంగా కలిశారు. శనివారంఈ సందర్భంగా నేరెళ్ల శారద కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమం,సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా స్నేహపూర్వకంగా చర్చించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నేరెళ్ల శారద కి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు సోమాజిగూడలో ప్రెస్ క్లబ్ విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం నేడు

హైదరాబాద్,సెప్టెంబరు 3:(డీకే చాటింపు) విశ్వకర్మ జాతీయుల సమాజ శ్రేయస్సు కోసం ఏర్పాటైన విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో మూడో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరగనుంది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌లో ఉదయం 11 గంటలకు జరిగే ఈ కీలక సమావేశంలో విశ్వకర్మ సమాజానికి చెందిన ఐటీ, అధ్యాపక, ప్రభుత్వ, రాష్ట్ర ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల అధిపతులు, బిల్డర్లు, పట్టభద్రులు, యువత ప్రత్యేకంగా పాల్గొంటుంది. విశ్వకర్మ జాతిలోని అయిదు వృత్తులు... వడ్రంగి, కమ్మరి, స్వర్ణకార, కంచర, శిల్పులకు సంబంధించి ప్రముఖులు కూడా హాజరవుతారని జేఏసీ కో-కన్వీనర్ అడ్లూరి రవీంద్రా చారి ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఖైరతాబాద్ ఉప ఎన్నిక నేపథ్యంలో తాజా రౌండ్ టేబుల్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎమ్మెల్సీ నియోజకవర్గాలలో వేలాది మంది విశ్వకర్మ పట్టుభద్రులు ఉన్నారని, వారిని జాగృతం చేయడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని జేఏసీ ప్రతినిధి రఘువీర్ వివరించారు. విశ్వకర్మ జాతీయుల్లో రాజకీయ చైతన్యం కలిగించేందుకు ఈ తరహా సమావేశాలు దోహదపడతాయన్నారు. ఇంతకుముందు విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌లోనూ, వాసవీ క్లబ్‌లోనూ పలు సమావేశాలు, భేటీలు జరిగాయి. అయిదు వృత్తుల వారేకాకుండా, అనేక రంగాలలో రాణిస్తున్న విశ్వకర్మలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు ఊపందుకున్నాయి.

గృహ రుణాలపై ఆర్బీఐ శుభవార్త.....

సామాన్యుల సొంత ఇళ్ల కల సాకారం చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త అందించింది. గ్రామీణ సహకార బ్యాంకుల్లో హోం లోన్ల నిబంధనలను సులభతరం చేస్తూ ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ తాజా నిర్ణయం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలు తక్కువ వడ్డీకే పెద్ద మొత్తంలో గృహ రుణాలు పొందే అవకాశం లభించింది. ఇన్నాళ్లు ఈ బ్యాంకుల్లో రుణ పరిమితి తక్కువగా ఉండటంతో ఇబ్బంది పడిన మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా పెద్ద ఊరట కలిగించే అంశం. గ్రామీణ సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల స్థాయిని బట్టి రుణాల మొత్తాన్ని భారీగా పెంచడం జరిగింది. ఇప్పుడు డిపాజిట్ల పరిమాణాన్ని బట్టి రూ.60 లక్షల నుంచి రూ.3 కోట్ల వరకు హోం లోన్లు మంజూరు చేయనున్నారు. ముఖ్యంగా రూ.1,000 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్న బ్యాంకులు తమ పరిధిలోని ఖాతాదారులకు అత్యధికంగా రూ.3 కోట్ల వరకు గృహ రుణం అందించే వెసులుబాటును కల్పించాయి.పెద్ద మొత్తంలో లోన్లు తీసుకోవడంతో పాటు తిరిగి చెల్లించేందుకు తగిన సమయం కూడా కల్పించారు. ఈ తాజా నిర్ణయం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలు తక్కువ వడ్డీకే పెద్ద మొత్తంలో గృహ రుణాలు పొందే అవకాశం లభించింది. ఇన్నాళ్లు ఈ బ్యాంకుల్లో రుణ పరిమితి తక్కువగా ఉండటంతో ఇబ్బంది పడిన మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా పెద్ద ఊరట కలిగించే అంశం. గ్రామీణ సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల స్థాయిని బట్టి రుణాల మొత్తాన్ని భారీగా పెంచడం జరిగింది. ఇప్పుడు డిపాజిట్ల పరిమాణాన్ని బట్టి రూ.60 లక్షల నుంచి రూ.3 కోట్ల వరకు హోం లోన్లు మంజూరు చేయనున్నారు. రూ.1,000 కోట్లకు పైగా డిపాజిట్లు కలిగిన బ్యాంకుల్లో తీసుకునే రుణాలకు గరిష్టంగా 20 ఏళ్ల వరకు కాలపరిమితి వర్తిస్తుంది.



కూటమిలో ఏం జరుగుతోంది

విజయవాడ, : తెలుగు రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యత చేపట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశుద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం



అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది. గుడ్ గవర్నెన్స్ విభాగం లో శృంగవరం పంచాయత్ మొదటి స్థానం లో నిలబడింది.అదే విధంగా వుమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ గా బొక్కాసం పాలెం అనే గ్రామం కూడా మొదటి స్థానం లో నిల్చింది. పేదరికం లేని గ్రామంగా, అత్యంత ప్రమాణాలతో జీవనం సాగుతున్న గ్రామం గా చెమ్ములపల్లి పంచాయత్ 2 వ స్థానం లో కొనసాగుతుండగా, సెల్ఫ్ సఫీషియంట్(స్ట్రా) స్ట్రక్చర్ విభాగం లో గుండుమల పంచాయత్ 3వ ర్యాంక్ లో కొనసాగుతుంది. ఇక ఉత్తమ మండలం విభాగం లో అయితే కుప్పం దేశం లోనే 3 వ ర్యాంక్ సాధించింది. ఇలా పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లో పంచాయితీ రాజ్ శాఖ ఎప్పుడూ చూడనంత అభివృద్ధిని చూస్తూ దేశంలోనే మన ఆంధ్ర ప్రదేశ్ ని ఆదర్శవంతమైన రాష్ట్రము గా తీర్చి దిద్దాడు పవన్ కళ్యాణ్.

మిల్లర్ల గోడువినేది ఎవరు

బియ్యం రాక మిల్లర్ల నరకయాతన - ధాన్యం కొనుగోలు మిల్లర్లు చేస్తేనే మేలు

హన్మకొండ : ప్రభుత్వం నిర్దేశించిన బియ్యం దిగుబడి రాక మిల్లర్లు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మిల్లర్ల మెడపై కత్తి పెట్టి ధాన్యం దిగిమతి చేయిస్తుందన్నారు. ఎవరో కొంతమంది మిల్లర్లు చేసిన పొరపాటు వలన జిల్లాలోని మిల్లర్లు అందరిపై ఆర్థిక భారం పడుతుందని దాని వలన ఆయా కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని కొంతమంది మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం మిల్లర్ల వద్ద నుండి బ్యాంకు డిపాజిట్ పేరుతో లక్షల రూపాయలని ముందస్తుగా వసూలు చేస్తుందన్నారు. బ్యాంకులలో డిపాజిట్ చేసిన మిల్లర్లకే ప్రభుత్వం ధాన్యం దిగుమతికి అవకాశం ఇస్తుందని వారు వాపోతున్నారు. ఇటీవల హన్మకొండ జిల్లాలోని శాయంపేట మండలంలోని రైస్ మిల్ పై సంబంధిత అధికారులు దాడి చేసి ధాన్యం లోటును గుర్తించారు. ఆ క్రమంలో ఆ మిల్లుల నిర్వహకులను ఇటీవల జైలుకు పంపిన విషయం తెలిసింది. 2024 , 2025 , 2026 సంవత్సరానికి గాను ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో ఆ మిల్లులు ప్రభుత్వం ఐకెపి ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి దిగుమతి చేసుకున్నాయి. వర్షాకాలంలో దిగుమతి చేసుకున్న వారి ధాన్యం నాణ్యత పరంగా బాగుంటుందని మిల్లర్లు అంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి క్వింటల్ ధాన్యానికి 68 కిలోల బియ్యం రావడం కష్టమని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి మిల్లరు ఆ లోటును పూడ్చడానికి తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలు ఉన్నాయని అంటున్నారు. ఒక్కోసారి ఆ లోటును పూడ్చలేక ఇల్లు భూములు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని మిల్లర్లో అంటున్నారు. ఎంత ఎక్కువగా ధాన్యాన్ని దిగిన చేసుకుంటే అంత ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని వారు తెలిపారు. ధాన్యాన్ని పట్టే సమయంలో వచ్చే తౌడు , ఉను క ,నూకలు , పరం లాంటి వస్తువులను బయట అమ్మి లోటును పూడ్చవలసిన దుస్థితి ఏర్పడుతుందని మిల్లర్లు అంటున్నారు. ధాన్యాన్ని పట్టే క్రమంలో విద్యుత్ చార్జీ మిల్లులో పనిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉంటున్నాయని మిల్లర్లు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ సకాలంలో మిల్లర్లకు అందించినట్లయితే నెత్తిపై పడే భారాన్ని కాసింత తగ్గించుకోవచ్చని మిల్లర్లు తెలిపారు.

ధాన్యం కొనే అవకాశం మిల్లులకే ఇవ్వాలి.



రైతులు పండించిన పరిధాన్యాన్ని కకొనుగోలు చేసే అవకాశం మిల్లులకు ఇవ్వాలని మిల్లర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దానివలన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని మిల్లర్లు తెలిపారు. కనీస మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం మిల్లర్లు వచ్చే కొనే అవకాశం ఇచ్చినట్లయితే నష్టం తాలూకు భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఐకేపీ ద్వారా కొనే విధానం వలన కొన్ని సెంటర్లలో రాజకీయ ప్రమేయాలు చోటుచేసుకుని నాణ్యమైన ధాన్యం దిగుమతి కాకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే నాణ్యమైన ధాన్యాన్ని రైతులు మిల్లర్ల వద్దకు తేవడం లేదని పేర్కొన్నారు. రైతుల పండించిన ధాన్యం కొనుగోలు సమయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం కొనుగోలు చేయకపోయినా వాటి అనుమతులను రద్దు చేయాలని కొంతమంది మిల్లర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు. రైతులు ధాన్యం పూర్తిగా ఎండకు ముందే మిల్లర్లకు తేవడం వల్ల వాటిలో దిగుమతి రావడం లేదని పేర్కొన్నారు. డిపాజిట్ రూపంలో అదనపు భారం.ధాన్యం దిగుమతి చేసుకోవాలంటే ప్రతి మిల్లర్ విధిగా బ్యాంకులో డిపాజిట్ చేయాలన్న నిబంధన మిల్లర్ల పాలిట గుదిబండగా మారింది అంటున్నారు. దిగుమతి చేసుకున్న ధాన్యములో 10% బ్యాంకులో డిపాజిట్ చేస్తేనే ప్రభుత్వం అనుమతినిస్తుందని వారు తెలిపారు. మిల్లుల నిర్వహణ గతంతో పోలిస్తే కష్టసాధ్యంగా మారిందని యజమానులు ఆపోతున్నారు. రైతులకు నష్టం జరగకుండా మిల్లు యజమానులకు నష్టాలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంటుందని కొంతమంది మిల్లర్లు అంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మూర్ఛబాధితులకు అండగా నిలుద్దాం..!

మానవ శరీరంలో అత్యంత సంక్లిష్టమైన అవయవం మెదడు. కోట్లాది నాడీ కణాల సమన్వయంతో సాగే ఈ జీవయంత్రంలో తలెత్తే స్వల్ప విద్యుత్ అసమతుల్యత వ్యక్తి జీవితాన్నే తలకిందులు చేస్తుంది. అటువంటి ఒక నాడీ సంబంధిత దీర్ఘకాలిక సమస్యే 'మూర్ఛవ్యాధి'. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు ఐదు కోట్ల మందిని పీడిస్తున్న ఈ రుగ్మత, కేవలం శారీరక సమస్యగానే కాకుండా సామాజిక వివక్షకు, మానసిక వేదనకు కారణమవుతోంది. ప్రతి సంవత్సరం మార్చి 26వ తేదీన నిర్వహించే 'ప్రపంచ మూర్ఛవ్యాధి అవగాహన దినోత్సవం' (పర్పుల్ డే)ఈ వ్యాధిపట్ల ఉన్న అజ్ఞానపు పొరలను తొలగించి, బాధితులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో, మూర్ఛవ్యాధి మూలాలు, చికిత్సా పద్ధతులు, సామాజిక బాధ్యతలపై లోతైన విశ్లేషణ అవసరం. వైద్యపరిభాషలో మూర్ఛవ్యాధిని ఒక వ్యాధిగా కంటే ఒక లక్షణాల సముదాయంగా పరిగణించడం సముచితం. మెదడులోని నాడీ కణాలు అసాధారణంగా, అతివేగంగా విద్యుత్ సంకేతాలను విడుదల చేసినప్పుడు శరీర నియంత్రణ తప్పుతుంది. దీనినే 'సీజర్' లేదా 'ఫిట్స్' అంటారు. అయితే, ఒకసారి ఫిట్స్ వచ్చిన ప్రతి వ్యక్తి మూర్ఛవ్యాధిగ్రస్తుడు కాదు. ఎటువంటి ప్రేరణ లేకుండా పునరావృతమయ్యేలా ఫిట్స్ వస్తేనే దానిని 'ఎపిలెప్సీ'గా నిర్ధారిస్తారు. గణాంకాలను పరిశీలిస్తే, ప్రపంచంలోని మూర్ఛ బాధితుల్లో సుమారు 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉండటం గమనార్హం. భారతదేశంలో దాదాపు 1.2 కోట్ల మంది ఈ సమస్యతో పోరాడుతున్నారని అంచనా. ఈ సంఖ్య కేవలం ఒక అంకె మాత్రమే కాదు, దీని వెనుక కొన్ని కోట్ల కుటుంబాల ఆవేదన దాగి ఉంది. చరిత్ర పుటలను తిరగేస్తే, మూర్ఛవ్యాధి గురించి ప్రాచీన నాగరికతల్లోనే ప్రస్తావనలు ఉన్నాయి. కానీ, ఆ కాలంలో దీనిని వైద్య సమస్యగా కాకుండా దైవశాపం గానో, చేతబడి వంటి క్షుద్ర శక్తుల ప్రభావం గానో భావించేవారు. గ్రీకు వైద్య పితామహుడు హిపోక్రటీస్ క్రీస్తుపూర్వమే దీనిని 'పవిత్ర వ్యాధి' కాదని, ఇది మెదడుకు సంబంధించిన జబ్బు అని ప్రపంచానికి చాటిచెప్పాడు. అయినప్పటికీ, శతాబ్దాల తరబడి కొనసాగిన మూఢ నమ్మకాలు నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో వేళ్లూనుకుని ఉన్నాయి. బాధితులను సామాజికంగా వెలివేయడం, వివాహాలకు అనర్హులుగా ప్రకటించడం, ఉపాధి అవకాశాలు నిరాకరించడం వంటి చర్యలు వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. మూర్ఛవ్యాధి రావడానికి కారణాలు బహుముఖంగా ఉంటాయి. శిశువు గర్భంలో ఉన్నప్పుడు లేదా ప్రసవ సమయంలో ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడు దెబ్బతినడం ప్రాథమిక కారణం కావచ్చు. అలాగే వయస్సు పెరిగే కొద్దీ మెదడుకు తగిలే గాయాలు, ట్యూమర్లు, ఇన్ఫెక్షన్లు (మెనింజైటిస్ వంటివి), స్ట్రోక్ వంటివి ఈ వ్యాధికి దారితీస్తాయి. సుమారు 50 శాతం కేసుల్లో జన్యుపరమైన కారణాలు కూడా ఉండవచ్చు. అయితే, విచారకరమైన విషయం ఏమిటంటే, సగానికి పైగా కేసుల్లో ఖచ్చితమైన కారణం ఇప్పటికీ అన్వేషణలోనే ఉంది. లక్షణాల విషయానికి వస్తే, మూర్ఛ అంటే కేవలం కిందపడి చేతులు కాళ్లు కొట్టుకోవడం మాత్రమే కాదు. ఒక్క క్షణం పాటు శూన్యంలోకి చూడటం, తెలియకుండానే పెదవులు చప్పరించడం, మాట తడబడటం వంటివి కూడా మూర్ఛ లక్షణాలే కావచ్చు. అందుకే వీటిని గుర్తించడంలో అప్రమత్తత అవసరం. చికిత్స విషయంలో ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన పురోగతి లభించింది. ఆధునిక వైద్యశాస్త్రం అందించిన ఈఈజీ , ఎంఆర్ఐ వంటి పరీక్షల ద్వారా మెదడులో సమస్య ఎక్కడ ఉందో ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. బాధితుల్లో 70 శాతం మందికి కేవలం క్రమబద్ధమైన మందుల వాడకం ద్వారా మూర్ఛను పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంది. కొన్ని తీవ్రమైన కేసుల్లో శస్త్రచికిత్స లేదా వేగస్ నర్వ్ స్టిమ్యులేషన్ వంటి ఆధునిక పద్ధతులు ప్రాణదాతలుగా నిలుస్తున్నాయి. కానీ, విచారకరమైన వాస్తవం ఏమిటంటే, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 70 శాతం మంది బాధితులకు సరైన మందులు అందుబాటులో లేవు. ఆర్థిక స్తోమత లేకపోవడం ఒక కారణమైతే, మూఢనమ్మకాలతో నాటు మందులు, మంత్రగాళ్ల చుట్టూ తిరగడం మరొక కారణం. మూర్ఛవ్యాధి పట్ల సమాజం తన వైఖరిని మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. బాధితులకు ఫిట్స్ వచ్చినప్పుడు జనం భయాందోళనలకు గురవుతుంటారు.

మళ్లీ వల్లభనేనికి కోర్టు తిప్పలు

విజయవాడ: గన్నవరం నియోజకవర్గ రాజకీయాల్లో మట్టి దోపిడీ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బహిర్గతం చేయడం పెద్ద చర్చకు దారితీసింది. పోలవరం కుడి కాలువ మట్టి తవ్వకాలు, ప్రభుత్వ పనుల కాంట్రాక్టులలో సాగిన అవినీతిని ఆయన బయటపెట్టారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాలనలో జరిగిన ఈ దోపిడీపై విజిలెన్స్ నివేదికలు కూడా స్పష్టమైన నిజాలు వెల్లడించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన సహజ వనరులను తరలించారని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గ ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతతోనే తాను ఈ నిజాలను బయటపెట్టానని యార్లగడ్డ గట్టిగా చెబుతున్నారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన అరాచకాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయాక చట్టపరమైన ముసుగులో తప్పించుకోవాలని చూడటం సరికాదని విమర్శకులు అభిప్రాయపడుతున్నాయి. కోర్టుల ద్వారా భయపెట్టి నోరు మూయించవచ్చనే ఆలోచన కేవలం భ్రమేనని స్థానిక నాయకులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం మాజీ ఎమ్మెల్యే రాజకీయ బలహీనతను స్పష్టంగా బయటపెడుతోంది.

అంగరంగ వైభవంగా శ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ



రంగారెడ్డి : షాద్‌నగర్‌లో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో, బొబ్బిలి ప్రవీణ్ నేతృత్వంలో శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మహానీయుడు, భగవత్ స్వరూపుడైన శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహాన్ని షాద్‌నగర్‌లో ప్రతిష్ఠించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమానికి కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య హాజరు కావడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.బసవేశ్వరుడు కారణజన్ముడని, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.లింగ,మత,కుల వివక్షకు తావులేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనను ఆయన ఆనాడే చాటిచెప్పారని అన్నారు. మానవత్వంతో మెలుగుతూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలన్న బసవేశ్వరుడి సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఆయన ఆశయాలను పాటిస్తే సమాజంలో శాంతి, సమానత్వం నెలకొంటాయని పేర్కొన్నారు.కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అధ్యక్షతన శ్రీ మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహావిష్కరణ జరగడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి భక్తుడిపై కాశీ విశ్వేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.మహాత్మ బసవేశ్వరుడు దేవుడి స్వరూపంగా జన్మించి సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని జగద్గురు కొనియాడారు. ఆయన చూపిన మార్గం కేవలం కర్ణాటక రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు.స్త్రీ, పురుష భేదం లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానమే అనే బసవేశ్వరుడి సిద్ధాంతాలను ప్రజలు ఆచరించాలని పిలుపునిచ్చారు.ఢిల్లీ నుంచి చిన్నచిన్న గ్రామాల వరకు ప్రముఖ క్షేత్రాలు, ప్రాంతాల్లో బసవేశ్వరుని విగ్రహాలు ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. షాద్‌నగర్‌లో బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసిన బొబ్బిలి ప్రవీణ్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులను అభినందించారు.కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తీరుమారని యూజీసీ నెట్ ఎగామ్ రద్దు



న్యూఢిల్లీ, : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి ఏకంగా మూడు సబ్జెక్టులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేసింది. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలను తిరిగి నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మూడు పేపర్లలో పలు తప్పులు, లోపాలు ఉన్నాయంటూ అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జూన్ 2026 పరీక్షలను జూన్ 22 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం జూలై 5, 2026న రీ-టెస్ట్ నిర్వహించింది. మొత్తం 87 సబ్జెక్టులకు ఈ పరీక్షలు జరిగాయి. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు. అయితే ఇందులో ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ పేపర్లలో అనేక తప్పులు ఉన్నాయని ఔంకు అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ లోపాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సమగ్రంగా పరిశీలించిన అనంతరం మూడు పేపర్లలో పలు రకాల తప్పులు ఉన్నట్లు గుర్తించింది.కమిటీ నివేదిక ప్రకారం.. ప్రశ్నపత్రాల్లో ప్రముఖ పండితుల పేర్లలో స్పెల్లింగ్ తప్పులు, పుస్తకాల పేర్లలో లోపాలు, ప్రశ్నల పదబంధాల్లో తప్పులు, వ్యాకరణ దోషాలు, లింగం-వచన అన్వయంలో పొరపాట్లు, విరామ చిహ్నాల తప్పులు ఉన్నాయి. అంతేకాకుండా ఇప్పటికే ప్రాచుర్యంలో ఉన్న భావాలకు ప్రామాణికం కాని పదాలను ఉపయోగించడం, గతంలో అడిగిన ప్రశ్నల్లో గణనీయమైన సంఖ్యలో ప్రశ్నలను మళ్లీ ఇవ్వడం వంటి లోపాలు కూడా ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అభ్యర్థులందరికీ న్యాయమైన, లోపాలు లేని పరీక్షను నిర్వహించడం అవసరమని భావించిన కమిటీ.. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ మూడు పేపర్లను తిరిగి నిర్వహించాలని సిఫార్సు చేసింది. కమిటీ నివేదిక ఆధారంగా రీ-కండక్ట్‌కు నిర్ణయం తీసుకుంది.

ఇంగ్లిష్ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 9, 2026 ? షిఫ్ట్ 1, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

కామర్స్ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 9, 2026 ? షిఫ్ట్ 2, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

సోషియాలజీ పరీక్ష తేదీ: సెప్టెంబర్ 10, 2026 ? షిఫ్ట్ 1, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ మూడు సబ్జెక్టులకు చెందిన అభ్యర్థుల నుంచి రీ-కండక్ట్ పరీక్ష కోసం ఎలాంటి అదనపు పరీక్ష ఫీజు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. పరీక్ష నగరం, పరీక్ష కేంద్రం, అడ్మిట్ కార్డుకు సంబంధించిన వివరాలను తదుపరి దశలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెల్లడిస్తామని తెలిపింది. మరోవైపు సబ్జెక్టులకు సంబంధించిన ప్రొవిజనల్ ఆన్సర్ కీలను విడుదల చేసింది. ఈ 84 సబ్జెక్టులకు సంబంధించిన ఫలితాలను నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే ప్రకటిస్తామని తెలిపింది. అలాగే ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టులకు రీ-కండక్ట్ పరీక్ష నిర్వహిస్తున్న కారణంగా మిగిలిన 84 సబ్జెక్టులకు సంబంధించిన సీట్ల కేటాయింపు, ఈ-సర్టిఫికెట్ల జారీ ఆలస్యం కాదని స్పష్టం చేసింది. అభ్యర్థులు రీ-కండక్ట్ పరీక్షకు సంబంధించిన తాజా సమాచారం, పరీక్ష కేంద్రం, సిటీ ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డు వంటి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించింది.

కంచుకోటలో సవాళ్లు...!



అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లా ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా గుర్తింపు పొందింది. రాజకీయ పరిస్థితులు ఎలా మారినా ఈ ప్రాంతంలో పార్టీ తన ప్రభావాన్ని నిలబెట్టుకుంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసినప్పటికీ, హిందూపురం , ఉరవకొండ వంటి నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపు సాధించింది. 2024 ఎన్నికల్లో కూడా జిల్లా వ్యాప్తంగా పార్టీ మరింత బలపడింది. అయితే ఇప్పుడు జిల్లాలో పార్టీ నాయకత్వం ఆశించినంత చురుకుగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఇటీవల రాజకీయ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదని కార్యకర్తల మధ్య చర్చ జరుగుతోంది. మంత్రి పదవులు లేదా ఇతర కీలక బాధ్యతలు ఆశించిన కొందరికి అవి దక్కకపోవడం, నామినేటెడ్ పోస్టుల భర్తీలో జాప్యం జరగడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణమయ్యాయనే ప్రచారం ఉంది. అధికారంలో ఉన్నప్పటికీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగకపోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వం తమ తమ వర్గాలకే పరిమితమవుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో పార్టీ కార్యక్రమాలు ఒకే దిశగా సాగడం లేదని పరిశీలకులు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం బలహీనంగా ఉండటం వల్ల కేడర్‌లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తోందని స్థానికంగా చర్చ జరుగుతోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన ఇంటింటికీ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో అమలు చేయడం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ , కాల్వ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం కొంత చురుకుగా సాగుతున్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆశించిన వేగం కనిపించడం లేదని పార్టీ వర్గాలే అంటున్నాయి.చాలా చోట్ల ఇంటింటికీ కార్యక్రమం కంటే సమావేశాలు, సమన్వయ చర్చలు, కార్యకర్తల నియామకాలపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ప్రజల్లో పార్టీ కార్యక్రమాల ప్రభావం తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ మంది సీనియర్ నాయకులు ఉండటం కూడా సమన్వయానికి సవాలుగా మారిందని అంటున్నారు. ప్రతి నాయకుడు తన రాజకీయ ప్రాధాన్యతను నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో ఉండటంతో కొన్ని చోట్ల అంతర్గత పోటీ పెరిగినట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల మధ్య అభిప్రాయ భేదాలు కూడా అప్పుడప్పుడు బయటపడుతున్నాయని సమాచారం. ముఖ్యంగా తాడిపత్రి, హిందూపురం , పెనుకొండ వంటి కీలక నియోజకవర్గాల్లో స్థానిక రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి.

లావాదేవీలపై వడ్డన వద్దు.ఇది ఉచితంగా, సార్వత్రికంగా ఉండాలి.....



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా యూపీఐ లావాదేవీలపై చార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిటల్ ఇండియా పేరుతో డిజిటల్ చెల్లింపులు, యూపీఐ (యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ని ఉచితంగా ప్రజలకు అందించే సేవగా పెంచి పోషించడానికి మోడీ ప్రభుత్వం దూకుడుగా ప్రయత్నించింది. నగదు చెల్లింపులు నిలిపివేసి, డిజిటల్ లావాదేవీలను ఉపయోగించాలంటూ ప్రధాని మోడీ ప్రజలకు, చిన్న వ్యాపారులకు, వ్యాపారవేత్తలకు పదే పదే పిలుపిచ్చారు. అభ్యర్థించారు.

యూపీఐని ప్రోత్సహించే ప్రయివేట్ పేమెంట్స్ కంపెనీతో సహా పలు వాణిజ్య ప్రకటనల్లో స్వయంగా ప్రధానే కనిపించారు. వాస్తవానికి, ఈ ప్రచారాన్ని పెద్ద నోట్ల రద్దుకు ఒక సమర్థనగా కూడా చూపించారని పొలిట్‌బ్యూరో

ఆ ప్రకటనలో పేర్కొంది. ఇప్పుడు సామాన్య పౌరులు కూడా చెల్లింపులు, లావాదేవీలకు దీన్నొక సాధనంగా స్వీకరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ మౌలిక సదుపాయంగా ఉన్న ఈ డిజిటల్ చెల్లింపులపై లావాదేవీల చార్జీలను విధించాలని ప్రతిపాదించడం ద్వారా ఒక ఆదాయ వనరుగా మార్చుకోవాలని ప్రభుత్వం కోరుకుంటోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. యూపీఐ ఎప్పటికీ ఉచితంగానే ఉంటుందంటూ ఇప్పటివరకు చెప్పుకుంటూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడిలా వ్యవహరించడం ప్రజా విశ్వాస ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. "ఈ చర్యనొక్కదాన్ని వేరుగా చేసి చూడలేం, గత దశాబ్ద కాలంగా, ప్రజలపై అనేక బ్యాంకింగ్ సంబంధిత చార్జీలను నెమ్మదిగా పెంచుతూ వచ్చారు. కనీస బ్యాలెన్స్‌లు కొనసాగించకపోతే పెనాల్టీలు విధించడం, నిర్దేశిత పరిమితులకు మించి ఏటీఎం లావాదేవీలు జరిపితే అధిక చార్జీలు మోపడం, డెబిట్ కార్డుల నిర్వహణా ఫీజులు, ఎస్ఎంఎస్ అలర్ట్ చార్జిలు ఇలా అనేకం ప్రజలపై మోపారు. ఇవన్నీ కలుపుకుంటే అత్యంత ముఖ్యమైన బ్యాంకింగ్ సేవలను పొందడం మరింత ఖరీదైనవిగా చేశాయి" అని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది.

.

సీజేపీ జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే



న్యూఢిల్లీ : ఇన్‌స్టాగ్రామ్ మిమ్స్‌తో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), నీట్ అవకతవకలపై నిరసన గళమెత్తి.. కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో రోడ్డుపైకి వచ్చి ఉద్యమాన్ని నిర్వహించి విజయం సాధించింది. ఇప్పుడు సీజేపీ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగానే 12 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరభ్ దాస్, నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్‌గా అజింక్యా షిండే, కో ఇన్‌చార్జ్‌గా దీపక్ బలియన్, జాతీయ కార్యదర్శిగా ఆఫ్రీన్ నవాజ్, మీడియా ఇన్‌చార్జ్‌గా విజయ్ రెడ్డి మల్లంగి (తెలుగు వ్యక్తి), న్యాయ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా రత్నసింగ్, రీసెర్చ్ అండ్ పాలసీ ఇన్‌చార్జ్‌గా వైష్ణవి గౌర్,

టెక్నాలజీ ఇన్‌చార్జ్‌గా రోహన్ దేశ్‌పాండే, ఫైనాన్స్ ఇన్‌చార్జ్‌గా యోగేష్ ఇంగాలే నియామకం అయ్యారు. జోనల్ వారీగా నార్త్ జోన్ ఇన్‌చార్జ్‌గా దీపక్ బలియన్, దక్షిణ జోన్ ఇన్‌చార్జ్‌గా విజయ్ రెడ్డి మల్లంగి, తూర్పు, ఈశాన్య జోన్ ఇన్‌చార్జ్‌గా అంకిత్ భరద్వాజ్, పశ్చిమ జోన్ ఇన్‌చార్జ్‌గా యోగేష్ ఇంగలే నియామకం అయ్యారు. రాబోయే ఆరు నెలల్లో సీజేపీ దేశవ్యాప్తంగా రాష్ట్ర సమన్వయ కమిటీలతో పాటు లోక్‌సభ, నగర స్థాయి సమన్వయ విభాగాలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది.


కీవ్‌పై రష్యా భీకర దాడులు



ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై మంగళవారం రాత్రి రష్యా సేనలు పెద్ద ఎత్తున క్షిపణి, డ్రోన్ దాడులు జరిపాయి. ఈ దాడులలో కనీసం 17 మంది మరణించగా 44 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు బుధవారం తెలిపారు. ఉక్రెయిన్ రాజధానిపై ఈ ఏడాది జరిగిన భీకర దాడులలో ఇది కూడా ఒకటి. ఈ దాడిలో పాతికకు పైగా బాలిస్టిక్, నౌకా విధ్వంసక క్షిపణులను, వందకు పైగా డ్రోన్లను రష్యా ప్రయోగించింది. రష్యా నుంచి దూసుకొచ్చిన బాలిస్టిక్ క్షిపణులలో దేనినీ అడ్డుకోలేకపోయామని, గగనతల రక్షణ వ్యవస్థల కొరతే దీనికి కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు. ఈ వ్యవస్థలు అందుబాటులో ఉంటే ఇంత ప్రాణనష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. భాగస్వామ్య దేశాల నుంచి బాలిస్టిక్ నిరోధక వ్యవస్థల సరఫరాలో జరుగుతున్న జాప్యం కారణంగానే

జరుగుతోందని వివరించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత మొదలైన దాడులలో కీవ్, దాని పరిసర ప్రాంతాలలో అనేక జనావాస భవనాలు, ఒక రైల్వే స్టేషన్, పలు గిడ్డంగులు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అత్యవసర సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ దాడులలో ఉక్రెయిన్ వైమానిక దళం 24 బాలిస్టిక్ క్షిపణులు, నాలుగు నౌకా విధ్వంసక క్షిపణులు, 115 డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు 98 డ్రోన్లను అడ్డుకున్నాయి. అయితే బాలిస్టిక్ క్షిపణులను నిరోధించలేకపోయాయి. తమ దళాలు లాజిస్టిక్ హబ్‌లు, సరఫరా కేంద్రాలు, ఆయుధ నిల్వ స్థావరాలు, డ్రోన్ తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిందని రష్యా రక్షణ శాఖ తెలియజేసింది.

మాపై దాడి చేస్తే గల్ఫ్ దేశాలపై భీకర దాడులే...!



అమెరికా తమపై తాజాగా దాడులు జరిపితే తాము తీవ్రంగా ప్రతీకార దాడులకు పాల్పడుతామని, గల్ఫ్ దేశాలపై భీకర దాడులు తప్పవని ఇరాన్ హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతం వ్యాప్తంగా కీలకమైన ఇంధన సదుపాయాలపై దాడులు చేస్తామని చెప్పింది. ఈ హెచ్చరిక ప్రతి ఒక్క గల్ఫ్ దేశానికీ ఉద్దేశించిందని పేర్కొంది. అమెరికాకు అత్యంత సన్నిహితమైన ప్రాంతీయ మిత్రదేశాలపై, అలాగే ఆమెరికా ఆస్తులపై దాడులు చేయడం ద్వారా అమెరికా సైనిక చర్యల వ్యయాన్ని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. ఇరాన్ ఇంధన నెట్‌వర్క్‌లపై, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామంటూ గతనెల 28న ట్రంప్ బెదిరించిన తర్వాత ఇరుపక్షాల మధ్య ఉన్నత స్థాయిలో దౌత్య సంప్రదింపులు జరిగాయి. ఆ నేపథ్యంలోనే తాజా హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి సౌదీ, టర్కీ, కతార్ విదేశాంగ మంత్రులతో మాట్లాడారు. అలాగే పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో కూడా మాట్లాడారు. ఈ అంశం సున్నితత్వం కారణంగా ఎవరూ బయటకు ఈ చర్చల వివరాలను వెల్లడించలేదు. కానీ ఆ చర్చల గురించి తెలిసిన ఇద్దరు సీనియర్ ఇరాన్ అధికారులు, గల్ఫ్ వర్గాలు, సీనియర్ ప్రాంతీయ దౌత్యవేత్త ఒకరు పై వివరాలు వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా దాడులు జరపకుండా చూసుకో వాల్సిన బాధ్యత గల్ఫ్ దేశాలదేనని అరగ్చి స్పష్టం చేశారు. ఆ మేరకు ట్రంప్‌ను ఒప్పించే విషయం చూసుకోవాలన్నారు. ఇరాన్‌పై ఏ రకమైన దాడి జరిగినా అమెరికా ఆస్తులపై, గల్ఫ్‌లోని ఇంధన సదుపాయాలపై దాడులు జరపక తప్పదని అరగ్చి హెచ్చరించారు. ఇప్పటివరకు ఏ సమావేశం, చర్చలు జరిగినా అరగ్చి తమ వైఖరిని స్పష్టం చేస్తూనే వచ్చారు. "తీవ్రంగా ప్రతిస్పందించడానికి మేం సిద్ధంగా వున్నాం. అయితే పశ్చిమాసియావ్యాప్తంగా ఉద్రిక్తతలు పెచ్చరిల్లడం, విధ్వంసం చోటు చేసుకోవడాన్ని నివారించాలంటే దౌత్యపరమైన పరిష్కారమే అత్యంత ఉత్తమమైన మార్గమని" కూడా ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో సౌదీ యువరాజు ఫోన్‌లో మాట్లాడారు. సైనికచర్యలను నిలుపుచేసి, చర్చల పంథాను అనుసరించాలని కోరారు.

డెమొక్రటిక్ సెనెట్ ప్రైమరీలో వామపక్ష వాది విజయం...

వామపక్ష వాది అయిన అబ్దుల్ ఎల్-సయీద్ అమెరికాలోని మిచిగాన్ డెమొక్రటిక్ సెనెట్ ప్రైమరీ ఎన్నికలలో గెలుపొందారు. ప్రజారోగ్య శాఖ మాజీ అధికారి అయిన సయీద్ తన ప్రత్యర్థి, మితవాద డెమొక్రటిక్ కాంగ్రెస్ సభ్యురాలు హేలీ స్టీవెన్స్‌పై విజయం సాధించారని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. సయీద్‌కు 7,42,017 ఓట్లు రాగా హేలీకి 7,27,091 ఓట్లు మాత్రమే లభించాయి. 1964లో సోనీ లిస్టన్‌పై అనూహ్య విజయం సాధించిన ప్రఖ్యాత బాక్సర్ మహమ్మద్ అలీ చేసిన 'మేము ప్రపంచాన్ని కదిలించాము' అనే వ్యాఖ్యను సయీద్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆయన నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలలో రిపబ్లికన్ అభ్యర్థి, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్రుడు అయిన మైక్ రోజర్స్‌తో తలపడతారు. విజయం ఆయనను వరిస్తే అమెరికా సెనెట్‌లో అడుగు పెట్టే మొట్టమొదటి ముస్లిం అవుతారు. 'రాజకీయాల నుంచి డబ్బును దూరం చేసి దానితో మీ జేబు నింపే మెడికేర్ పథకాన్ని అమలు చేయడమే నా లక్ష్యం. ఇది ఓ మహోద్యమం' అని సయీద్ చెప్పారు. కాగా డెమొక్రటిక్ పార్టీ నామినేషన్‌ను గెలుచుకున్న సయీద్‌ను ఆయన ప్రత్యర్థి హేలీ స్టీవెన్స్ అభినందించారు.

"అమిత్ షా జవాబ్ దేవ్" : ఎంపిల నిరసన



న్యూఢిల్లీ: జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో విద్యార్థులపై జరిగిన దాడి పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ?. ప్రతిపక్ష ఎంపీలంతా పార్లమెంటు ఎదుట ప్లకార్డులు పట్టుకొని వర్షంలో నిలబడి ఆందోళన చేపట్టారు. అమిత్‌షా కనపడటం లేదని పార్లమెంటు సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదని ఎంపిలంతా ప్రశ్నించారు. "అమిత్ షా జవాబ్ దేవ్" అని ప్లకార్డులు పట్టుకొని నినదించారు. ఈ నిరసన సమయంలో భారీగా వర్షం కురుస్తున్నా వెనక్కి తగ్గలేదు. వానకు తడుస్తూనే నిరసన కొనసాగించారు.

కాగా ? ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు హాజరుకాకపోవడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. జూలై 20వ తేదీన న్యూఢిల్లీలో 'నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన విద్యార్థులపై పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు లాఠీఛార్జ్, పెల్లెట్ గన్లను ఉపయోగించాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. హోం శాఖ పరిధిలోని పోలీసుల చర్యలపై అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. దీనిపై బిజెపి సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ ?.

ప్రతిపక్షాలను విమర్శించారు. ప్రతిపక్షాల గందరగోళమే కారణమని వారంతా నిరంతర నిరసనలతో సభను సజావుగా సాగనివ్వడం లేదని, సభను నడవనిస్తే అమిత్ షా వచ్చి కచ్చితంగా సమాధానం ఇస్తారని అన్నారు. అమిత్ షా పార్లమెంట్‌కు దూరంగా లేరని, ఆయన రోజంతా పార్లమెంట్ హౌస్‌లోని తన ఛాంబర్ లోనే ఉంటూ అధికారిక విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

వంటింటి ఔషధం పుదీనా!



గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలకు పుదీనా సహజ ఉపశమనాన్ని అందించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే మెంథాల్ జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు నోటి దుర్వాసనను తగ్గించడంలో, రోగనిరోధక శక్తికి మద్దతు ఇవ్వడంలో ఉపయోగపడుతుంది. పుదీనాను టీ, పుదీనా నీరు, చట్నీలు, సలాడ్ల రూపంలో తీసుకోవచ్చు. అయితే తీవ్రమైన జీర్ణ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. పుదీనా మన వంటగదిలో సులభంగా దొరికే సుగంధ మూలిక. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని, సువాసనను అందించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, ఒత్తిడి, తక్కువ శారీరక శ్రమ వంటి కారణాలతో గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో సమతుల్య ఆహారంలో భాగంగా పుదీనాను చేర్చుకోవడం కొంత ఉపశమనాన్ని అందించవచ్చు. అయితే ఇది ఏ వ్యాధికీ ప్రత్యక్ష ఔషధం కాదని గుర్తుంచుకోవాలి. పుదీనాలో ఉండే మెంథాల్ వంటి సహజ సమ్మేళనాలు జీర్ణవ్యవస్థ కండరాలను సడలించడంలో సహాయపడతాయి. దీంతో కొంతమందిలో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. భోజనం తర్వాత వేడి పుదీనా టీ లేదా పుదీనా నీటిని తీసుకోవడం జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. పుదీనా కొందరిలో కడుపు అసౌకర్యాన్ని తగ్గించవచ్చు. అయితే లేదా తీవ్రమైన యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉన్నవారిలో గుండెల్లో మంటను పెంచే అవకాశం కూడా ఉంది. అందువల్ల అలాంటి వారు వైద్యుల సలహాతోనే పుదీనాను తీసుకోవాలి. పుదీనాలోని సహజ యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నోటిలో దుర్వాసనకు కారణమయ్యే కొన్ని సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గించడంలో సహాయపడతాయి. భోజనం అనంతరం కొన్ని తాజా పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా మౌత్ రిన్స్ ఉపయోగించడం వల్ల నోరు తాజాగా ఉంటుంది. పుదీనాలో విటమిన్ ం, విటమిన్ అ, ఐరన్, మాంగనీస్ వంటి పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా సమతుల్య ఆహారంలో భాగంగా పుదీనాను చేర్చుకోవడం రోగనిరోధక శక్తికి మద్దతునిస్తుంది.

ఈ గింజలు తింటే కళ్లద్దాలు అవసరం లేదా?



ప్రస్తుత కాలంలో కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడంతో చిన్న వయస్సులోనే కంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి. కంటి అలసట, మసక దృష్టి, కళ్ళు పొడిబారడం, డిజిటల్ ఐ స్ట్రెయిన్ వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో సహజమైన పరిష్కారాల కోసం ప్రజలు వివిధ రకాల ఆహార పదార్థాలపై ఆసక్తి చూపుతున్నారు. కొన్ని రకాల ఆహారాలు తీసుకుంటే కళ్లద్దాలు అవసరం ఉండదు అనే నమ్మకం చాలామందిలో ఉంది. నిపుణుల ప్రకారం ఆరోగ్యకరమైన ఆహారం కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.


కానీ కళ్లద్దాల అవసరాన్ని పూర్తిగా తొలగిస్తుందని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో అవిసె గింజలు, గుమ్మడి గింజలు వంటి పోషక పదార్థాలు ముఖ్యమైన పాత్ర పోషించవచ్చు. అవిసె గింజలు పోషకాలతో నిండిన ఆహార పదార్థాలు. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, విటమిన్ ఈ, లిగ్నాన్స్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

చింతపండు తింటే ఆ రోగాలు మాయం..




మన భారతీయ వంటింట్లో పప్పు, చారు, పులుసులు చట్నీలలో రుచి కోసం, పులుపు కోసం చింతపండును ఉపయోగించడం శతాబ్దాలుగా వస్తున్న ఆచారం. చింతపండు పేరు వినగానే ఎవరికైనా నోరూరాల్సిందే. కేవలం వంటకాలకు రుచిని అందించడమే కాకుండా, మన ఆరోగ్యానికి మేలు చేసే అనేక రకాల పోషకాలు, విటమిన్లు ఖనిజాలు చింతపండులో పుష్కలంగా ఉన్నాయి.పూర్వకాలం నుండి దీనిని సాంప్రదాయ వైద్యంలో రకరకాల ఆరోగ్య సమస్యల నివారణకు ఒక సహజసిద్ధమైన ఔషధంగా వాడుతున్నారు.చింతపండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు శరీరాన్ని అనేక అనారోగ్యాల నుండి రక్షిస్తాయి. మరి పుల్లపుల్లని చింతపండును రోజూ తీసుకోవడం వల్ల మన శరీరానికి లభించే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో, ఏయే సమస్యలు ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.జీర్ణ వ్యవస్థకు ప్రాణప్రదాత చింతపండులో పీచు పదార్థం (ఫైబర్) టార్టారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును వేగవంతం చేసి, తిన్న ఆహారం త్వరగా అరిగేలా తోడ్పడతాయి. మలబద్ధకం, కడుపు ఉబ్బరం గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి చింతపండు రసం లేదా రసం పులుసు అద్భుతమైన నివారణగా పనిచేస్తుంది. ఇది ప్రేగుల కదలికలను సులభతరం చేసి జీర్ణకోశాన్ని శుభ్రపరుస్తుంది. గుండె ఆరోగ్యం కొలెస్ట్రాల్ నియంత్రణ చింతపండులో ఫ్లేవనాయిడ్లు మరియు పాలిఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో ఉండే ఎల్‌డిఎల్ అనే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో లభించే పొటాషియం రక్తపోటును (బిపి) అదుపులో ఉంచడానికి దోహదపడుతుంది. దీనివల్ల రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా గుండె జబ్బులు స్ట్రోక్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ డయాబెటిస్ లేదా మధుమేహం ఉన్నవారికి చింతపండు ఎంతో మేలు చేస్తుంది. చింతపండు గింజలు గుజ్జులో ఉండే సహజసిద్ధమైన కాంపౌండ్లు శరీరంలో పిండి పదార్థాలను (కార్బోహై డ్రేట్లు) గ్లూకోజ్‌గా మారకుండా నిరోధించే ఎంజైమ్‌లను ఉత్తేజపరుస్తా యి. దీనివల్ల భోజనం చేసిన తర్వాత బ్లడ్ షుగర్ లెవెల్స్ హఠాత్తుగా పెరగకుండా అదుపులో ఉంటాయి.బరువు తగ్గడం ఇమ్యూనిటీ పెంపు బరువు తగ్గాలని చూస్తున్న వారికి చింతపండు ఒక మంచి ఆప్షన్. ఇందులో ఉండే హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ శరీరంలో కొవ్వును నిల్వ చేసే ఎంజైమ్‌ను అడ్డుకుంటుంది.

కెఫీన్ ఎక్కువైతే ఆరోగ్యానికి ముప్పు.....



కాఫీ.. ఉదయం నిద్ర లేవగానే చాలామందికి గుర్తొచ్చే మొదటి పానీయం. అలసటను పోగొట్టి, ఉత్సాహాన్ని పెంచే కాఫీకి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా నగరాల్లో ప్రతి వీధిలో కొత్త కొత్త కాఫీ షాపులు వెలుస్తుండటంతో యువత, ఐటీ ఉద్యోగులకు కాఫీ షాపులు ఇష్టమైన గమ్యస్థానాలుగా మారాయి. అయితే, చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కొన్ని ఆసుపత్రుల ఓపీడీలకు వస్తున్న రోగుల్లో అధిక కాఫీ వినియోగం కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారి సంఖ్య పెరుగుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. రోజుకు ఎక్కువ కాఫీ పెరగడం వంటి సమస్యలు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. సాంప్రదాయ ఫిల్టర్ కాఫీకి భిన్నంగా, ప్రస్తుతం కేఫ్‌లలో లభించే లాటే, కాపుచినో, కోల్డ్ కాఫీ వంటి పానీయాల్లో అదనపు చక్కెర, ఫ్లేవర్ సిరప్‌లు ఎక్కువగా ఉంటాయి.

డార్క్ ప్యాటర్న్స్‌పై సీసీపీఏ కొరడా...



ఆన్‌లైన్ షాపింగ్‌లో వినియోగదారులను తప్పుదోవ పట్టించే 'డార్క్ ప్యాటర్న్స్'పై కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) కఠిన చర్యలు ప్రారంభించింది. ఇండిగో, జెప్టో, ఫస్ట్‌క్రై, ఫిజిక్స్ వాలా, బుక్‌మైషో, స్పైస్‌జెట్, ఫార్మాఈజీ, మెకాఫీ, అనుజ్ జిందాల్ అకాడమీ సహా తొమ్మిది డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తం సుమారు
రూ.20 లక్షల జరిమానాలు విధించింది. వినియోగదారుల స్పష్టమైన అనుమతి లేకుండా కార్ట్‌లో మెంబర్‌షిప్‌లు లేదా విరాళాలు చేర్చడం, ఆఖరి స్టేజ్‌లో అదనపు ఛార్జీలు చూపించడం, భావోద్వేగపూరిత సందేశాలతో కొనుగోలుదారులను ఒప్పించడం, కౌంట్‌డౌన్ టైమర్లతో తప్పుడు అత్యవసర పరిస్థితి సృష్టించడం వంటి పద్ధతులను సీసీపీఏ 'డార్క్ ప్యాటర్న్స్'గా గుర్తించింది. 2023లో తీసుకొచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది.
ఈ-కామర్స్ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌లను స్వయంగా ఆడిట్ చేసి ఇలాంటి పద్ధతులను తొలగించాలని కూడా సీసీపీఏ ఆదేశించింది. ఈ చర్యల్లో జెప్టోకు రూ.7 లక్షలు, ఫిజిక్స్ వాలాకు రూ.5 లక్షలు, అనుజ్ జిందాల్‌కు రూ.3 లక్షలు, ఫస్ట్‌క్రైకు రూ.2 లక్షలు, ఫార్మాఈజీ, మెకాఫీ, స్పైస్‌జెట్‌లకు చెరో రూ.1 లక్ష జరిమానా విధించారు. ఇండిగో తన యాప్‌లో 'లేదు... నేను రిస్క్ తీసుకుంటాను' వంటి వినియోగదారుడిపై ఒత్తిడి తెచ్చే సందేశాన్ని తొలగించి, సరైన ఆప్షన్ కనిపించేలా మార్చింది. బుక్‌మైషో కూడా ముందే సెలెక్ట్ చేసిన డొనేట్ ఆప్షన్‌ను తొలగించింది. డేటమ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, డార్క్ ప్యాటర్న్స్ కారణంగా దేశీయ ఆన్‌లైన్ యూజర్లు ఏటా రూ.25,000?28,000 కోట్ల వరకు అదనపు ఖర్చు భరిస్తున్నారు. దేశంలోని 30.4 కోట్ల ఆన్‌లైన్ కొనుగోలుదారుల్లో 88 శాతం మంది ఈ పద్ధతుల ప్రభావానికి గురవుతున్నారని, కనిపించని ఛార్జీలు, డ్రిప్ ప్రైసింగ్, బలవంతపు సబ్‌స్క్రిప్షన్లు డిజిటల్ మార్కెట్‌పై వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని నివేదిక హెచ్చరించింది.

ఏఐ రేసులో మైక్రోసాఫ్ట్ దూకుడు....

భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న ఏఐ, క్లౌడ్ మార్కెట్‌పై మైక్రోసాఫ్ట్ మరింత దూకుడు పెంచింది. కంపెనీ గురువారం హైదరాబాద్‌లో దేశంలోనే తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ప్రారంభించింది. 'ఇండియా సౌత్ సెంట్రల్' పేరుతో ప్రారంభమైన ఈ సెంటర్‌తో భారత్‌లో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్‌ల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటికే పూణే, చెన్నై, ముంబైలో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న మైక్రోసాఫ్ట్, ఈ విస్తరణతో దేశంలో అతిపెద్ద క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్‌గా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అదానీ గ్రూప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించే తొలి సంస్థలుగా నిలిచాయి. భారత్‌లో ఏఐ, క్లౌడ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కంపెనీ ఇప్పటికే సుమారు 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ బిజినెస్ అజూర్ భారత్‌లో గత రెండేళ్లుగా రెండంకెల ఆదాయ వృద్ధిని నమోదు చేస్తోందని కంపెనీ వెల్లడించింది. ముఖేష్ అంబానీకి చెందిన జియోతో కలిసి మరో రెండు డేటా సెంటర్లను కూడా నిర్వహిస్తున్నాం. ఏఐ సేవలు వేగంగా, భద్రంగా అందాలంటే డేటా వినియోగదారులకు దగ్గరగా ఉండే మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ పేర్కొన్నారు.



పాత బంగారంపై జ్యువెలర్లకు 1 శాతం కమిషన్?



భారతీయ ఆభరణాల వ్యాపారులకు (జ్యువెలర్లకు) త్వరలో కొత్త ఆదాయ మార్గం తెరుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన సవరించిన గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (జీఎంఎస్) ప్రతిపాదన ప్రకారం, వినియోగదారుల నుంచి సేకరించిన పాత బంగారాన్ని రిఫైనర్లకు అప్పగించే ప్రతి లావాదేవీపై జ్యువెలర్లకు 0.75 శాతం నుంచి 1 శాతం వరకు ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించింది. సేకరించిన మొత్తం బంగారం విలువపై ఈ కమిషన్ చెల్లిస్తే, జ్యువెలర్లు ఈ పథకాన్ని చురుకుగా ప్రచారం చేస్తారని ఐబీజేఏ అధ్యక్షుడు పృథ్వీరాజ్ కొఠారి తెలిపారు. ప్రస్తుతం భారతీయ కుటుంబాల వద్ద వినియోగంలో లేకుండా ఉన్న సుమారు 30,000 టన్నుల బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడమే ఈ ప్రతిపాదన ప్రధాన లక్ష్యం. దీంతో బంగారం దిగుమతులపై దేశం ఆధారపడటం తగ్గడమే కాకుండా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో విజయం సాధించని జీఎంఎస్‌కు కూడా కొత్త ఊపు లభిస్తుందని పరిశ్రమ భావిస్తోంది. ఈ కొత్త మోడల్‌లో బ్యాంకులు కేవలం డిపాజిట్లను నిర్వహిస్తే, బంగారం సేకరణ, వినియోగదారులతో సంబంధాలు, అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను జ్యువెలర్లు చేపడతారు. గతంలో బ్యాంకుల వద్ద తగిన సిబ్బంది, విస్తృత నెట్‌వర్క్ లేకపోవడం వల్ల పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని ఐబీజేఏ చెబుతోంది. సెన్కో గోల్డ్ అండ్ డైమండ్స్ సీఈఓ సువంకర్ సేన్ మాట్లాడుతూ, ఈ విధానం జ్యువెలర్లకు వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, షోరూమ్‌లకు వచ్చే వారి సంఖ్యను కూడా పెంచుతుంది. పండుగ సీజన్‌కు ముందే ఈ ప్రతిపాదనకు రూపురేఖలు ఖరారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, రాజకీయ చర్చలు, విధానపరమైన ప్రక్రియల కారణంగా అమలులో కొంత జాప్యం ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లో జ్యువెలర్ల పాత్ర తొలిసారి కీలకంగా మారనుంది.

ఎల్ఐసి వాటాల విక్రయంలో గోప్యత




డిజిన్వెస్ట్‌మెంట్ పారదర్శకతకు పాతర..!
దేశీయ జీవిత బీమా రంగానికి మూలస్తంభంగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) వాటాల విక్రయాల్లో మోడీ సర్కార్ పారదర్శకతకు పాతర వేసిందని స్పష్టమవుతోంది. ప్రభుత్వ రంగ ఈ బీమా కంపెనీలో 6.5 శాతం విలువ చేసే వాటాలను మార్కెట్ శక్తులకు ఉన్నపలంగా అమ్మేసింది. పెట్టుబడిదారులకు 10 శాతం పైగా డిస్కౌంట్‌తో చౌకగా అమ్మేశారు. ఆగస్టు 3న ఎల్ఐసి షేర్ ధర రూ.424.40 వద్ద ముగిసింది. కాగా ఒఎఫ్ఎస్‌లో ఆగస్టు 4 నుంచి ఒక్కో షేర్ ధరను 11.10 శాతం తక్కువతో రూ.382గా దీపమ్ నిర్ణయించింది. దీంతో పెట్టుబడిదారులకు చౌకగా వాటాలు లభించినట్లయ్యింది. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం.. ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు. ఒక బ్యాంకర్‌ను కారణం చెప్పకుండా ఢిల్లీలోని దీపమ్ కార్యాలయానికి పిలిపించి అక్కడికి వెళ్లిన తర్వాతే అదే సాయంత్రం ఎల్ఐసి వాటాల విక్రయం ప్రారంభమవుతుందని తెలియజేసి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ సిద్ధం చేయాలని ఆదేశించింది. ప్రభుత్వంలోని చిన్న కోర్ టీంకు మాత్రమే ముందుగా పూర్తి సమాచారం ఉండగా.. మిగిలిన సలహాదారులకు మార్కెట్ ముగిసిన తర్వాత వివరాలు అందించారు.
ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు. ఈ వాటాల విక్రయ ప్రక్రియ, ధర నిర్ణయంలో అనుసరించిన గోప్యతపై పెట్టుబడిదారులు, ఆర్థిక విశ్లేషకుల నుంచి తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతోన్నాయి. ఈ వాటాల ఉపసంహరణ బాధ్యతను పర్యవేక్షిస్తున్న దీపమ్ వ్యవహారశైలి ఇప్పుడు విమర్శలకు కేంద్రబిందువుగా మారింది.
వాటాల అమ్మకం నిర్ణయంలో తగిన పారదర్శకత పాటించలేదనే ఆరోపణలు వస్తున్నాయి.
ఈ లావాదేవీ సమయాన్ని అత్యంత రహస్యంగా ఉంచిన దీపమ్ అధికారులు, కొంతమంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లకు కూడా చివరి నిమిషంలోనే సమాచారం అందించారు.
ఎల్ఐసి షేరు ఫ్లోర్ ప్రైస్‌ను మార్కెట్ ధర కంటే రెండంకెల డిస్కౌంట్‌తో రూ.382గా నిర్ణయించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మొదట 2.5 శాతం వాటాలను మాత్రమే విక్రయానికి ఉంచిన ప్రభుత్వం, సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ డిమాండ్ రావడంతో గ్రీన్‌షూ ఆప్షన్ ద్వారా అదనంగా 4 శాతం వాటాలను విక్రయించి మొత్తం 6.5 శాతం వాటాలను అమ్మేసింది. తొలుత రెండు రోజులు అనుకున్న ఒఎఫ్ఎస్‌ను మరో రోజు పొడిగించి అనుహ్యంగా వాటాలను విక్రయించడం గమనార్హం.

ఏఐతో కార్పొరేట్ ఉద్యోగాలు తగ్గొచ్చు



ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నందన్ నీలేకని దేశంలో ఉద్యోగాల భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న కాలంలో భారీ కార్పొరేట్ కంపెనీలు కాకుండా లక్షలాది చిన్న వ్యాపారాలే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తాయని ఆయన అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు నిర్దిష్ట పనులకే పరిమితమై ఉండటంతో ఏఐ ద్వారా వాటిని ఆటోమేట్ చేయడం సులభమవుతుందని, ఫలితంగా అలాంటి కంపెనీలు నికరంగా ఉద్యోగాలను తగ్గించే పరిస్థితి రావచ్చని చెప్పారు. మరోవైపు చిన్న వ్యాపారాల్లో ఒకే ఉద్యోగి అనేక బాధ్యతలు నిర్వహించడం వల్ల ఏఐ ప్రభావం తక్కువగా ఉంటుందని, భవిష్యత్తులో ఉపాధి వృద్ధికి అవే ప్రధాన కేంద్రాలవుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం చిన్న వ్యాపారాలకు నిబంధనలను సరళీకరించడం, లోన్ యాక్సెస్ పెంచడం, మార్కెట్లను సులభంగా చేరుకునే అవకాశాలు కల్పించడం, ఏఐ ఆధారిత వ్యాపార సాధనాలను అందుబాటులోకి తేవడం అవసరమని సూచించారు. అకౌంట్ అగ్రిగేటర్ ఫ్రేమ్‌వర్క్ రుణాల లభ్యతను మెరుగుపరుస్తుందని, ఓఎన్‌డీసీ వంటి ప్లాట్‌ఫామ్స్ చిన్న సంస్థలకు దేశవ్యాప్తంగా మార్కెట్లు తెరుస్తాయని చెప్పారు. ఏఐ విషయంలో భారత్ చిప్స్, డేటా సెంటర్లు లేదా పెద్ద లాంగ్వేజ్ మోడల్స్ తయారీలో పోటీ పడటంకంటే, విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించే వినియోగాలపై దృష్టి పెట్టాలని నీలేకని అన్నారు. భారతీయ భాషలు, వాయిస్ ఆధారిత ఇంటర్‌ఫేస్‌ల ద్వారా ఏఐని అందుబాటులోకి తీసుకొస్తే కోట్లాది మందికి జ్ఞానం, సేవలు మరింత సులభంగా చేరుతాయని చెప్పారు. దీనివల్ల భారత్ ప్రపంచంలోనే 'ఏఐ యూజ్ కేస్ క్యాపిటల్'గా ఎదిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పెద్ద సంస్థల్లో ఉద్యోగాలు నిర్దిష్ట పనులకే పరిమితమై ఉండటంతో ఏఐ ద్వారా వాటిని ఆటోమేట్ చేయడం సులభమవుతుందని, ఫలితంగా అలాంటి కంపెనీలు నికరంగా ఉద్యోగాలను తగ్గించే పరిస్థితి రావచ్చని చెప్పారు. మరోవైపు చిన్న వ్యాపారాల్లో ఒకే ఉద్యోగి అనేక బాధ్యతలు నిర్వహించడం వల్ల ఏఐ ప్రభావం తక్కువగా ఉంటుందని, భవిష్యత్తులో ఉపాధి వృద్ధికి అవే ప్రధాన కేంద్రాలవుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం చిన్న వ్యాపారాలకు నిబంధనలను సరళీకరించడం, లోన్ యాక్సెస్ పెంచడం, మార్కెట్లను సులభంగా చేరుకునే అవకాశాలు కల్పించడం, ఏఐ ఆధారిత వ్యాపార సాధనాలను అందుబాటులోకి తేవడం అవసరమని సూచించారు. ఉద్యోగాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పెన్షన్, బీమా, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు, విద్యా అర్హత పత్రాలు ఉద్యోగి ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లేలా పోర్టబుల్ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. యువ జనాభా సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలంటే నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, పారిశ్రామిక అవకాశాలు, కొత్త ఉద్యోగాల సృష్టిపై భారత్ ఒకేసారి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

యుపిఐ లావాదేవీల్లో సరికొత్త రికార్డు



న్యూఢిల్లీ : దేశంలో యుపిఐ లావాదేవీల జోరు కొనసాగుతూ... తాజాగా అది సరికొత్త రికార్డును సృష్టించింది. జులైలో రూ.29.88లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి.
ఈ మేరకు శనివారం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోల్చితే 22శాతం అదనంగా లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పిసిఐ వెల్లడించింది. అయితే విలువ పరంగా అది 19శాతంగా తెలిపింది
జులైలో రోజుకు సగటుగా 96వేల కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలిపింది. దేశంలో పట్టణాలు, నగరాల్లోనే కాకుండా గ్రామీణ స్థాయిలోకి సైతం యుపిఐ లావాదేవీలు చొచ్చుకు పోవడం వల్లే ఇది సాధ్యమైందని పేమెంట్స్ కార్పొరేషన్ ప్రకటనలో పేర్కొంది. రీఛార్జ్‌ల కోసం కూడా ప్రజలు డిజిటల్ లావాదేవీలనే ఉపయోగిస్తున్నారని వివరించింది.

ఏటీఎఫ్‌లో ఇథనాల్ కలపడం లేదు...



ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)లో ఇథనాల్ కలపాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు. ఏటీఎఫ్‌లో ఇథనాల్ కలపాలని ప్రభుత్వం యోచిస్తోందన్న ప్రచారం అవాస్తవమని, అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. విమానయాన భద్రతకు సంబంధించిన తప్పుడు సమాచారం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తుందని, ప్రయాణికుల భద్రతే కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదానికి కారణమైన అంశంపై వివరణ ఇస్తూ,
ఇథనాల్, సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (ఎస్ఏఎఫ్) రెండూ పూర్తిగా వేర్వేరు ఇంధనాలని మంత్రి వివరించారు. ఎస్ఏఎఫ్ అనేది అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏఓ) గుర్తించిన, ప్రపంచవ్యాప్తంగా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ధ్రువీకరించబడిన విమాన ఇంధనమని తెలిపారు. ఇది కఠినమైన పరీక్షల తర్వాతే వినియోగంలోకి వస్తుందని, కాబట్టి ఎస్ఏఎఫ్‌ను ఇథనాల్‌తో పోల్చడం సరైంది కాదన్నారు. విమానయాన రంగంలో వాస్తవాల ఆధారంగా మాత్రమే చర్చ జరగాలని, భద్రతపై తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన వెల్లడించారు.

వివాదాస్పద వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన విశాల్




తమిళ స్టార్ హీరో విశాల్, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో విశాల్ మాట్లాడుతూ, సీఎం విజయ్‌తో తనకున్న ప్రత్యేకమైన సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. తాను విజయ్ గారిని కలిసినప్పుడు ఒక ముఖ్యమంత్రిని కలుస్తున్నాననే భావన కలగలేదని విశాల్ తెలిపారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులందరినీ కలిసినప్పటికీ, ఆయన్ని మాత్రం ఎంతో ఆప్యాయంగా డార్లింగ్ అని పిలిచానని చెప్పారు. 'మార్క్ ఆంటోనీ' సినిమా టీజర్ వేడుకలో విజయ్‌కు కథ చెప్పడానికి సమయం అడిగిన విషయాన్ని గుర్తు చేయగా ఆయన చిరునవ్వు చిందించారని పేర్కొన్నారు. విజయ్ ఇక సినిమాల్లో నటించడం లేదు కాబట్టి, ఆయన కోసం రాసుకున్న ఆ కథతో తనే స్వయంగా సినిమా తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే చిత్ర పరిశ్రమను వేధిస్తున్న రెట్టింపు పన్ను సమస్యపై ముఖ్యమంత్రి దృష్టి సారిస్తారని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాజ్‌మోహన్ గురించి తాను చేసిన వ్యాఖ్యలను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారని విశాల్ వివరణ ఇచ్చారు. రాజ్‌మోహన్ గారిని తక్కువ చేసి మాట్లాడలేదని, అనవసరంగా కొందరు ఇందులో కులాన్ని కూడా లాగుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

హాలీవుడ్‌లో ప్రియాంక చోప్రా సరికొత్త చరిత్ర....



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' మూవీతో చాలా ఏళ్ల తర్వాత తెలుగు ఇండస్ట్రీకి రీ ఎంట్రీ ఇవ్వనుండటం విశేషం. ఇందులో సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా కనిపించబోతున్నారు. భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాబోతుండగా.. ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్‌లో బిజీగా ఉన్న ప్రియాంక చోప్రా.. హాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో వరుసగా భారీ అవకాశాలు దక్కించుకుంటున్న ఆమె, ఇప్పుడు మరొక క్రేజీ హాలీవుడ్ చిత్రంలో నటించేందుకు సిద్ధమయ్యారు. ఆస్కార్ అవార్డు పొందిన దిగ్గజ నటుడు రస్సెల్ క్రోతో కలిసి 'బ్లూష్టై' అనే భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో ప్రియాంక కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ప్రెడేటర్స్' సినిమా, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'స్ట్రేంజర్ థింగ్స్' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించిన దర్శకుడు నిమ్రోడ్ అంతాల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ కెనడా టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో అధికారికంగా ప్రదర్శించనున్నారట. అంతేకాకుండా, ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ సముద్ర తీర ప్రాంతంలో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుందని టాక్. ఈ సినిమా కథ కాంగో దేశంలోని ప్రమాదకరమైన ప్రదేశంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడ ఎవరికీ తెలియని ఒక విచిత్రమైన విమానాన్ని కనుగొనడానికి వెళ్లే రహస్య మిషన్ చుట్టూ కథ నడుస్తుందట. ఈ ప్రయాణంలో ఎదురయ్యే ఊహించని ప్రమాదాలు, ఉత్కంఠభరిత ఘట్టాలలో ప్రియాంక చోప్రా పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతోందని టాక్. సైన్స్ ఫిక్షన్ కథ అయినప్పటికీ, ఇందులో ప్రియాంక నటన ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా ఉంటుందని చిత్ర నిర్మాతలు చెబుతున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ ఎన్నో ఏళ్ల పాటు హీరోగా విజయవంతమైన కెరీర్‌ను కొనసాగించారు. ప్రస్తుతం ఎక్కువగా కీలక, విభిన్న పాత్రల్లో నటిస్తూ, అప్పుడప్పుడు హీరోగానూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. తాజాగా ఆయన 'అజ్ఞెక్షన్ మై లార్డ్' వెబ్ సిరీస్‌తో ఓటీటీలోకి అడుగుపెట్టారు.

ఇటీవల జీ5లో విడుదలైన ఈ సిరీస్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం 'డ్రామా జూనియర్స్ సీజన్ 9'కు శ్రీకాంత్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు. టెలివిజన్‌లోకి తన ఎంట్రీ వెనుక ఉన్న కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. చాలా కాలంగా నాకు టీవీ షోల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను వాటిని తిరస్కరిస్తూ వచ్చాను. అయితే నాగార్జున పలు టీవీ షోలకు హోస్ట్‌గా వ్యవహరించడం, అలాగే ప్రస్తుతం స్టార్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అనిల్ రావిపూడి కూడా టీవీ షోల్లో కనిపించడం చూసి.. 'నేను చేస్తే తప్పేంటి?' అని అనిపించిందని చెప్పారు. అదే సమయంలో జీ తెలుగులో ప్రసారమవుతున్న 'డ్రామా జూనియర్స్' షో నుంచి ఆఫర్ వచ్చింది. ఆ కార్యక్రమానికి అనిల్ రావిపూడి కూడా జడ్జిగా ఉన్నారు. ఆయన 'రండి సార్.. మేమంతా ఉన్నాం, చూసుకుంటాం' అంటూ ధైర్యం చెప్పడంతో నేను కూడా జడ్జిగా బాధ్యతలు స్వీకరించానని శ్రీకాంత్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ షోకు శ్రీకాంత్, అనిల్ రావిపూడి, రోజా జడ్జిలుగా వ్యవహరిస్తుండగా, సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా అలరిస్తున్నారు.

కీర్తి, ప్రఖ్యాతలను సాధించే క్రమంలో స్వేచ్ఛను కోల్పోవాల్సి వస్తుంది



విజయాలు లేక కాస్త వెనకబడిన యంగ్ బ్యూటీ రాశీ ఖన్నాకు ఒక్కసారిగా బంపర్ ఆఫర్ తగిలిన విషయం తెలిసిందే. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ధర్మన్'లో ఆమెకు హీరోయిన్‌గా నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సీనియర్ నటి సిమ్రాన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదలవుతూనే నెట్టింట భారీ హైప్ క్రియేట్ చేయగా, తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ ఖన్నా రజినీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని, సెట్స్‌లో ఆయనతో జరిపిన ఆసక్తికర సంభాషణలను పంచుకున్నారు. ఈ సినిమాలో తన పాత్ర స్వభావం గురించి, రజినీకాంత్‌తో కలిసి పనిచేసిన అద్భుతమైన అనుభవం గురించి మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తన పాత్ర కథకు భావోద్వేగపరంగా కేంద్రంగా ఉంటుందని ఆమె తెలిపారు. రజినీకాంత్ పోషిస్తున్న ధర్మన్ పాత్రను ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దడంలో తన పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. దర్శకుడు అశ్వత్ తనకు ఈ కథ చెప్పినప్పుడు వెంటనే బాగా నచ్చేసిందని, కథలో ఎంతో హృదయపూర్వకమైన ఎమోషన్ ఉందని రాశీ ఖన్నా చెప్పారు. దానికితోడు రజినీకాంత్ వంటి లెజెండరీ నటుడితో కలసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడంతో తాను ఎంతో సంతోషంగా ఓకే చెప్పినట్లు పేర్కొన్నారు. రజినీకాంత్ సెట్స్‌లో చూపించే వినయం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని రాశీ ఖన్నా తెలిపారు.

నటులు ఒక రకంగా ఖైదీల లాంటి వారని రజినీ సర్ చెప్పిన ఒక మాట తన మనసులో బాగా నాటుకుపోయిందని ఆమె అన్నారు. కీర్తి, ప్రఖ్యాతలను సాధించే క్రమంలో నటులు తమ జీవితంలోని కొంత స్వేచ్ఛను కోల్పోవలసి వస్తుందనే విషయాన్ని ఆయన మాటల ద్వారా తెలుసుకున్నానని వివరించారు. షూటింగ్ సమయంలో తమ ఇద్దరి మధ్య ఆధ్యాత్మికత, అంతర్గత ఎదుగుదల, ప్రశాంతత ,ఆత్మజ్ఞానం గురించిన అనేక సంభాషణలు జరిగాయని చెప్పుకొచ్చారు.


అలరించే 'హుషార్ పిట్టలు'



అన్ను, వాసవి గణేషన్ జంటగా నటించిన చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడి యెస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించారు.

భిక్షు దర్శకుడు. ఈ చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు ఈనెల 15న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాయి. ఈ చిత్రం ట్రైలర్‌ను ఈనెల 10న విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ ,'మా సినిమాను 15న విడుదల చేస్తున్నాం. కానీ, బుక్ మై షోలో ఇప్పటి నుంచే టిక్కెట్స్ సేల్ చేస్తున్నాం. ఈ సినిమా చూసి అం దరూ మరొకరికి రికమెండ్ చేస్తారు. దర్శకుడు కావాలన్న నా డ్రీమ్ నెరవేరింది. ట్రైలర్ చూసిన తరువాత సినిమా మీద అందరి ఓపినియన్ మారిపోతుంది' అని తెలిపారు. 'ఈ సినిమా నచ్చి సపోర్ట్ చేస్తు న్నాను. తప్పకుండా ఈ సినిమా హిట్ కాబోతుందనే ఆత్మవిశ్వాసం అందరిలో కనిపిస్తుంది. సినిమా చూడగానే నాకు కూడా ఈ సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది.

గ్లామర్ రోల్స్ చేయాలనే ఆసక్తితో ఆ పాత్ర చేశా



అలనాటి స్టార్ హీరోయిన్లలో ఒకరైన మీనా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో అగ్ర కథానాయికగా ఎన్నో సంవత్సరాలు తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అనేక మంది స్టార్ హీరోల సరసన నటించి తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రస్తుతం సినిమాల సంఖ్య తగ్గించిన మీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన కెరీర్ ప్రారంభ రోజుల్లో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మీనా మాట్లాడుతూ... కెరీర్ ప్రారంభంలో నాతో పోలిస్తే గ్లామర్ పాత్రలు చేసిన హీరోయిన్లకు ఎక్కువ ఆదరణ, గుర్తింపు లభించేది. అది చూసి నేనూ అలాంటి పాత్రలు చేయాలనే ఆసక్తి చూపాను. అదే సమయంలో ప్రభుదేవా హీరోగా తెరకెక్కిన ఓ సినిమాలో అవకాశం వచ్చింది. ఆ చిత్రంలో స్విమ్‌సూట్ ధరించి నటించాల్సి వచ్చింది. షూటింగ్‌కు సిద్ధమై స్విమ్‌సూట్ వేసుకున్న తర్వాత అద్దంలో నన్ను నేను చూసుకుని అసౌకర్యంగా ఫీల్ అయ్యాను. డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు రావడానికే చాలా సిగ్గేసింది.

ఆ దుస్తుల్లో డ్యాన్స్ చేయడం, నటించడం కూడా చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపారు. గ్లామర్ పాత్రలు చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, ఆ అనుభవం తనను తీవ్ర అసౌకర్యానికి గురి చేసిందని మీనా వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో జరిగిన ఆ సంఘటన ఇప్పటికీ తనకు గుర్తుండిపోయిందని ఆమె చెప్పుకొచ్చారు.

ఆ దర్శకుడి కోసం నేను.. జివి ప్రకాష్ నరకం అనుభవించాం

ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సంగీత దర్శకుడు జివి ప్రకాష్ గురించి, అలాగే దర్శకుడు అనిల్ రావిపూడి కోసం తాము ఎదుర్కొన్న కష్టాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జీవీ ప్రకాష్ గారి సంగీత సారథ్యంలో రూపొందుతున్న 'శ్రీ శ్రీ', 'ఇరుముడి', అలాగే అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రాలకు నేను పని చేస్తున్నాను.

అనిల్ రావిపూడి గారి సినిమా కోసం మేమిద్దరం నిజంగానే నరకం అనుభవించాం. కొంతకాలం క్రితం ఓ పాటకు సంబంధించిన ప్రమోషనల్ వీడియో కోసం మమ్మల్ని ఇసుకలో పాతిపెట్టిన విషయం తెలిసిందే. ఆ వీడియో చిత్రీకరణలో నన్ను దాదాపు గంటసేపు ఇసుకలో ఉంచారు. ఇసుక బరువు మొత్తం నా కాళ్లపై పడటంతో చాలా ఇబ్బంది పడ్డాను. అయితే అనిల్ రావిపూడి గారి కోసం ఎలాంటి కష్టం చేసినా ఆనందంగానే ఉంటుంది. ఆయన సినిమా కోసం, దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు చేసే ప్రమోషన్ విధానం అద్భుతంగా ఉంటుంది. అందుకే ఆయనంటే నాకు చాలా ఇష్టం అని తెలిపారు. అంతేకాక నాకంటే జివి ప్రకాష్ గారే ఆ ప్రమోషనల్ వీడియో కోసం ఎక్కువ కష్టపడ్డారు. నన్ను గంటసేపు మాత్రమే ఇసుకలో ఉంచితే, ఆయనను ఏకంగా మూడు గంటల పాటు ఇసుకలోనే ఉంచారు. బయటకు తీసిన తర్వాత ఆయన కాళ్లు వంగిపోయాయి. అవి మళ్లీ సాధారణ స్థితికి రావడానికి దాదాపు ఐదు నిమిషాలు పట్టింది. ఆ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కోసం ఆయన కూడా ఎంతో శ్రమించారని అనంత శ్రీరామ్ చెప్పుకొచ్చారు.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com